RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 24 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | మంగళవారం 28-4-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
R N I No. APTEL/2012/53127
The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## మే 4న బెంగాల్‌లో

# మిఠాయిలు పంచుతాం

### - ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

**కోల్కతా** మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తాను తిరిగి బెంగాల్ వస్తానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో సోమవారం బారక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన చివరి ర్యాలీలో మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వస్తుందనే ఉత్సాహంతో తాను ఢిల్లీకి వెళుతున్నానని అన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల మేర ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని తెలిపారు. తనను ఆశీర్వదించడానికి ఇంతమంది ప్రజలు వస్తారని ఊహించలేదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి బీజేపీలో చేరిన తర్వాత ఒక కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా అది చేశానని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఒక కుటుంబం అంటూ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్యానించారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని మోదీ అన్నారు. ఈ రోడ్డు షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. నాడు టీఎంసీ అధికారంలోకి రావడానికి కారణమైన 'మా-మాటి-మనుష్' నినాదాన్ని వారు వదిలివేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఆ పార్టీ నేతలు రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి దూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఎంసీ పాలనలో మహిళలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు జరిగాయని మండిపడ్డారు. నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే నిందితులను



వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు.

## పద్మశ్రీ అవార్డులు 2027



**న్యూఢిల్లీ** దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డులకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. 2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే పద్మ అవార్డుల కోసం నామినేషన్లు లేదా సిఫార్సులు పంపేందుకు జూలై 31వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు సోమవారం వెల్లడించింది. ఈ ఏడాది మార్చి 15న ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా, నామినేషన్లను కేవలం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించనున్నట్లు స్పష్టం చేసింది. దేశంలో పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అత్యంత గౌరవప్రదమైన పురస్కారాలుగా గుర్తింపు పొందాయి. నామినేషన్లు పంపేవారు సంబంధిత వ్యక్తి సాధించిన అసాధారణ విజయాలు, సేవలను వివరిస్తూ గరిష్ఠంగా 800 పదాలకు మించకుండా ఒక సైటేషన్ జతచేయాలని హోం శాఖ సూచించింది. పద్మ అవార్డులను "ప్రజల పద్మ" (పీపుల్స్ పద్మ)గా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, కాబట్టి పౌరులందరూ తమను తాము నామినేట్ చేసుకోవడంతో పాటు ఇతరులను కూడా సిఫార్సు చేయవచ్చని తెలిపింది. సమాజంలో నిస్వార్థ సేవ చేస్తున్న మహిళలు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు

2లో..

## కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు తెలంగాణ

# పౌరుషం లేదా.?

### బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశంలో కేసీఆర్ నిప్పులు



**హైదరాబాద్** తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన వారిని ఎండగట్టడంలో రాష్ట్ర ఎంపీలు విఫలమయ్యారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోలుస్తూ అవమానకర వ్యాఖ్యలు చేస్తే, రాష్ట్రానికి చెందిన 16 మంది ఎంపీలు మౌనంగా ఉండటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వీరికి పౌరుషం లేదా? అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ సభలో ఉన్నా రణరంగం చేసి, సదరు ఎంపీతో క్షమాపణ చెప్పించేవాళ్లం అని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శల వర్షం కురిపించారు. తాము పదేళ్ల కాలంలో తెలంగాణను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలబెడితే, ప్రస్తుత పాలకులు భూకబ్జాలు, కూల్చివేతల్లో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో ఉంచుతున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని, తాము అధికారంలోకి రాగానే మొదటి సంతకం ఈ వ్యవస్థను రద్దు చేయడంపైనే పెడతానని హామీ ఇచ్చారు. చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రుల తీరు చూస్తుంటే జాలి వేస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పార్టీలో కొత్త రక్తం ఎక్కించేందుకు కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ కమిటీ మినహా, ప్రస్తుతం ఉన్న అన్ని జిల్లా, గ్రామ, మండల, పట్టణ కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కేవలం పని చేసే వారికే ప్రాధాన్యత

2లో..

# మహిళా, పిల్లల రక్షణకు "స్పందన"

### - మహిళల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్** తెలంగాణలో ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం, భద్రత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలులోకి తీసుకువచ్చింది. అలాగే మహిళల భద్రత కోసం షీటీమ్స్‌తోపాటు ప్రత్యేక యాప్‌ను సైతం అమలులోకి తీసుకువచ్చింది. తాజాగా మరో కీలక నిర్ణయ తీసుకుంది ప్రజా భద్రత, అత్యవసర సమయాల్లో సత్వర స్పందనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం స్పందన టీమ్‌లను ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ స్పందన టీంలను రూపొందించగా వాటిని బంజారాహిల్స్ టీజీ ఐసీసీసీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వీటిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ స్పందన టీంలు ఆపద సమయంలో క్షణాల్లో ఘటనాస్థలానికి చేరుకుని ప్రజలకు తక్షణ రక్షణ కల్పించనున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పందన టీంలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. చిన్నారులు, మహిళల రక్షణ కోసం ఈ స్పందన టీంలను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు నగరంలో మహిళలు భయం లేకుండా తిరిగే వాతావరణం ఉండాలని చెప్పుకొచ్చారు. 'మహిళల భద్రతే స్పందన టీమ్‌ల ప్రధాన ధ్యేయం. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేలా వీటిని ఏర్పాటు చేశాం. ఏ చిన్న ఆపద వచ్చినా ఫిర్యాదు చేయడానికి వెనుకాడొద్దు'అని చిన్నారులు, మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నగర పోలీసింగ్ వ్యవస్థలో ఈ 'స్పందన' టీమ్‌లు ఒక

2లో..

## బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ చైర్మన్ ఆమోదం

### - పెద్దల సభలో పెరిగిన బీజేపీ బలం

**న్యూఢిల్లీ** రాజ్యసభలో బీజేపీలో ఏడుగురు ఆప్ ఎంపీల విలీనం అధికారికంగా పూర్తైంది. రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ బీజేపీలోకి ఏడుగురు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీల విలీనాన్ని అధికారికంగా ఆమోదించారు. దీంతో రాజ్యసభలో బీజేపీ బలం 113కు పెరిగింది. ఇటీవల ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే. రాజ్యాంగ నిబంధనల ప్రకారం తమను బీజేపీలో విలీనం చేయాలని రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌ను కోరారు. విలీనం పూర్తయిన తర్వాత తమను బీజేపీ ఎంపీలుగానే పరిగణించాలని అభ్యర్థించారు.

2లో..



## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణం

### - హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లు సోమవారం (ఏప్రిల్ 27న) ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారిద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సహచరులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరై నూతన ఎమ్మెల్సీలకు అభినందనలు తెలిపారు. అంతకుముందు, ఆదివారం నాడు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు వీరి నియామకానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. దప్రమాణస్వీకారం అనంతరం మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రిమండలికి, టీపీసీసీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి

2లో..

# బీఆర్ఎస్ ఒక శవం..

## ఎన్ని అలంకరణలు చేసినా వృథా

### - చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ చాప్టర్ ముగిసిపోయిందని, ఆ పార్టీకి ఇక భవిష్యత్తు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సందర్భంలో కీలక వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా అది తిరిగి లేచి వస్తుందా? బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇప్పుడు అలాగే ఉందని తేల్చారు. కవిత పెట్టిన పార్టీపైనా స్పందించారు. కొత్త పార్టీల గురించి ఆలోచించేకంటే, ఉన్న పార్టీయే ఉంటుందో ఊడుతుందో చూసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రజలు ఎంతో ఆకాంక్షతో అధికారం ఇస్తే, కేసీఆర్ కుటుంబం అహంకారంతో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, అందుకే ప్రజలు వారికి ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చి పంపించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం ఒక కుటుంబం కోసమే పనిచేస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ కుటుంబంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయని, ఇప్పుడు ఆ ఇంట్లో జరుగుతున్న పంపకాల పంచాయతీ వల్లే అనుబంధ సంస్థలు, కొత్త రాజకీయ సమీకరణలు పుట్టుకొస్తున్నాయని వ్యాఖ్యానించారు. వారసత్వ సంపద కోసం, అధికారం కోసం ఆ కుటుంబ సభ్యులే ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే తన కొడుకు కేటీఆర్‌ను సీఎం చేయాలని ప్రయత్నించారని, ఇదంతా కేవలం వారి కుటుంబ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. చనిపోవాలని కోరుకుంటున్నట్లుగా కేసీఆర్ చేసిన విమర్శలను కూడా రేవంత్ రెడ్డి ఖండించారు. కేసీఆర్ నాకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే, శత్రువు కాదు. ఆయన ఆరోగ్యం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నది నేనే. ఆయన్ని స్వయంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాను అని గుర్తుచేశారు. ఆయనకు చెడు జరగాలని కోరుకోవాల్సిన అవసరం తనకు లేదని, ఇప్పటికే తాను విజయం సాధించి అధికారంలో ఉన్నానని చెప్పారు. అయితే, కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటారేమో అని రేవంత్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా సాగిన బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని సీఎం పేర్కొన్నారు. పదేళ్ల అహంకార పూరిత పాలనకు జనం చరమగీతం పాడారని, ఇప్పుడు ఆ పార్టీని బతికించేందుకు ఎంత ప్రయత్నం చేసినా లాభం



లేదని విశ్లేషించారు. రాజకీయంగా తమ పని అయిపోయిందని తెలిసే, ఇప్పుడు మనుగడ కోసం రకరకాల వేషాలు వేస్తున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మొత్తం మీద బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకమైందని ఆయన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

## కాంగ్రెస్ పార్టీలో

# చేరడం రిస్కీ పని

### - యువతి సమాధానంతో

## రాహుల్ గాంధీ నవ్వులు



**న్యూఢిల్లీ** మీ జీవితంలో మీరు చేసిన అత్యంత రిస్కీ పని ఏమిటి? అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించగా, ఓ విద్యార్థిని నుంచి ఊహించని సమాధానం వచ్చింది. దీనితో అక్కడ కొన్ని క్షణాలు నవ్వులు విరబూశాయి. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఢిల్లీ యూనివర్సిటీ, గార్గీ కాలేజీలకు చెందిన విద్యార్థినులతో రాహుల్ గాంధీ ముచ్చటించారు. ఆ సమయంలో "మీరు చేసిన అత్యంత సాహసోపేతమైన పని ఏమిటి?" అని విద్యార్థినులను రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అక్కడున్న వారిలో ఒక విద్యార్థిని స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీలో చేరడం అత్యంత సాహసోపేతమైనదని పేర్కొన్నారు. ఈ సమాధానంతో రాహుల్ గాంధీ కూడా నవ్వేశారు.

2లో..

RNI No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY



# పెట్రోల్ డీజిల్ కొరతతో అల్లాడుతున్న వాహనదారులు

- కొత్తగూడెంలోని ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు - బ్లాక్ మార్కెట్లో మార్కెట్లో లీటర్ పెట్రోలు, డీజిల్ విక్రయాలు








**కొత్తగూడెం (తెలంగాణ వాణి)** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో పెట్రోల్, డీజిల్ కొరతతో వాహనదారులు అల్లాడిపోతున్నారు. ఏ పెట్రోల్ బంకు వద్ద చూసిన ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు బారులు తీరున్నాయి. ప్రధానంగా జాతీయ రహదారిగా ఉన్న ఎంజి రోడ్ లోని సింగరేణి సూపర్ బజార్ వద్ద ఉన్న బంకు వద్ద వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారిచే ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో కూడా డీజిల్, పెట్రోల్ కొరత నెలకొని ఉంది. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని బంకులో సైతం నిలవలేక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సందట్లో సడే మియా అన్నట్లు కొత్తగూడెం పట్టణ మొత్తం విద్యుత్ దీపాలు వెలుగుతున్నప్పటికీ ఆయా బంకుల్లో మాత్రం విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఆయా బంకుల నిర్వహకులు కావాలనే విద్యుత్ సరఫరా లేకుండా చేశారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. నిల్వలు ఉన్న సమయంలో 20 లీటర్ల క్యాన్లలో కూడా డీజిల్, పెట్రోలు నింపి బయటికి పంపించారన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్తగూడెం పట్టణంలో ఉన్న బంకులన్నీ వేరొకరికి లీజుకు ఇచ్చారు.

లీజ్ కు తీసుకున్న వ్యక్తులు డబ్బు సంపాదన కోసమే వ్యాపారాలు కొనసాగిస్తారే తప్ప వినియోగదారులకు సేవలు అందించాలని దృక్పథం ఉండదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతి బంకులోను వినియోగదారుల అల్లరి చేయకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకున్నప్పటికీ నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నానే విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా జిల్లా చెందిన సివిల్ సప్లై శాఖ అధికారులు జోక్యం చేసుకుంటేనే తప్ప పెట్రోల్, డీజిల్ సమస్యకు పులిస్టాప్ పడే అవకాశాలు కనిపించడం లేదు.

# హత్య కేసుగా మారిన అనుమానస్పద మృతి

**- మద్యం మత్తులో మహిళ హత్యాచారానికి యత్నం, ప్రతిఘటించిన మహిళ, హత్య చేసిన నిందితుడు**

**- వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ (తెలంగాణ వాణి ప్రతినిధి) శుక్రవారం అర్ధరాత్రి ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక పంజాబ్ కూడలి వద్ద గల మురికి కాలువలో అనుమానస్పదంగా మృతి చెందిన మహిళ అనిత కేసును హత్యకేసుగా ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు తేల్చడం జరిగింది. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మహిళ హత్య కేసు వివరాలను వెల్లడించారు. కేవలం 48 గంటల్లో కేసును ఛేదించిన వన్ టౌన్ పోలీసుల పనితీరును ఆయన అభినందించారు. ఏప్రిల్ 24, 2026న అర్ధరాత్రి పంజాబ్ చౌక్‌లోని హల్దీరామ్ షాప్ సమీపంలోని డ్రైనేజ్‌లో మృతదేహం లభ్యమైంది. ఫిర్యాదుదారు జనగామ్వార్ సంతోష్ తన సోదరి జనగామ్వార్ అనిత మృతి పై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతదేహంపై గాయాలు ఉండటంతో అనుమానస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్, వన్ టౌన్ ఎస్‌హెచ్ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సంఘటనా స్థలం పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజీలను, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. దర్యాప్తులో నిందితుడు నర్సింగా సంతోబా గంపల్వాడ్ (25), మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. దర్యాప్తులో భాగంగా, నిందితుడు సంఘటన రోజున పంజాబ్ చౌక్ సమీపంలో మద్యం సేవించి, రాత్రి సమయంలో సంఘటన ప్రదేశంలో విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, రోడ్డుపై నిద్ర మత్తులో ఉన్న ఒక రోడ్డు పక్కన చెత్త ఏరుకునే మహిళను గమనించాడు. ఆమెను ఎవరు లేని ప్రదేశం మైన మురికి కాలువ వద్దకు తీసుకెళ్లి, ఆమెపై దాడి చేసి లైంగిక దాడికి యత్నించాడు. బాధితురాలు ప్రతిఘటించడంతో ఆగ్రహానికి గురైన నిందితుడు ఆమె గొంతు పట్టి హత్య చేసి, ఆధారాలు దాచిపెట్టేందుకు మృతదేహాన్ని సమీప డ్రైనేజ్‌లో పడేసినట్లు వెల్లడైంది. కేసు నమోదు అయిన 48 గంటల్లోనే నిందితున్ని పట్టుకొని, ఛేదించి, (27.04.2026) ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో నిందితుడిని వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నేరాలపై పోలీసులు వేగంగా స్పందిస్తూ కఠిన చర్యలు తీసుకుంటారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేశారు ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హత్య కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంస పత్రాలను, నగదు రివార్డులను అందజేసి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సైలు సంజయ్, అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం

కీలక మార్పుగా నిలుస్తాయని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తక్షణ రక్షణ పేరుతో స్పందన సభ్యులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఒక్కో ఏసీపీ జోన్‌కు రెండు స్పందన టీంలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డయల్ 100/112లతో స్పందన టీంల అనుసంధానిస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదులపై ఆలస్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఈ స్పందన టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసమే స్పందన టీంలను ఏర్పాటు చేశామని... ఆపదలో ఉన్న చిన్నారులు, మహిళలకు తక్షణ సాయం అందించడంలో ఈ టీంలు సహకరిస్తాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరోవైపు ఈ స్పందన టీంలు భాగ్యనగరం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కీలక మార్పుగా నిలుస్తాయని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఆపదలో ఉన్న చిన్నారులు లేదా మహిళలు, బాధితులు ఎవరు అయినా డయల్ 100 లేదా 112 నంబర్లకు కాల్ చేసిన వెంటనే స్పందన టీం అక్కడకు క్షణాల్లో చేరుతుంది అని పోలీసులు చెప్తున్నారు. తద్వారా నిమిషాల వ్యవధిలోనే పోలీసులు బాధితుల వద్దకు చేరుకుని వారికి అండగా నిలుస్తారని అన్నారు. ఈ స్పందన టీం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ బి. శివధర్ రెడ్డి, హైదరాబాద్ నగర సీపీ వి.సి. సజ్జనార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డులు 2027

వంటి వారిని గుర్తించి నామినేట్ చేయాలని ప్రభుత్వం కోరింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు సహా ప్రభుత్వ సేవకులు ఈ అవార్డులకు అర్హులు కారని, అయితే వైద్యులు, శాస్త్రవేత్తలకు దీని నుంచి మినహాయింపు ఉందని స్పష్టం చేసింది. 1954లో ప్రారంభమైన ఈ పురస్కారాలను ఏటా గణతంత్ర దినోత్సవం నాడు ప్రకటిస్తారు.

# కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు తెలంగాణ పౌరుషం లేదా.?

ఉంటుందని, వెంటనే కొత్త కమిటీల నియామకం మరియు సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే సీనియర్ నేత టి. జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తూ, ఆయనను బీఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమిస్తున్నట్లు ప్రకటించి సమావేశానికి పరిచయం చేశారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు అస్తవ్యస్తంగా మారడంపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేతకానితనం వల్ల రైతన్నలు రోడ్ల మీద ఇబ్బందులు పడుతున్నారని, ఇది చూస్తుంటే తీవ్ర బాధ కలుగుతోందని అన్నారు. గతంలో తాము 24 గంటల విద్యుత్, రైతుబంధు వంటి పథకాలతో సాగును పండుగ చేస్తే, నేడు కాంగ్రెస్ సర్కార్ వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు సిద్ధమవుతోందని ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే కీలక బాధ్యతలను కేసీఆర్ అప్పగించారు. ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు.

## బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి

# రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం

అయితే వారి విజ్ఞప్తిని రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో ప్రస్తుతం రాజ్యసభ వెబ్‌సైట్‌లో ఆ ఏడుగురు ఎంపీల పేర్లు బీజేపీ సభ్యుల జాబితాలో కనిపిస్తున్నాయి. ఆ ఏడుగురు ఎంపీలలో రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, సందీప్ పాఠక్, విక్రమ్‌జిత్ సాహ్నీ, స్వాతి మాలివాల్, రాజేందర్ గుప్తాలు ఉన్నారు. ప్రస్తుతం వారు రాజ్యసభలో బీజేపీ ఎంపీలుగానే కొనసాగనున్నారు. ఇదిలాఉంటే, పార్టీ ఫిరాయించిన ఆ ఏడుగురు ఎంపీల సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆదివారం రాజ్యసభ ఛైర్మన్‌కు ఒక పిటిషన్‌ను సమర్పించింది. రాజ్యసభలో తమ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఇటీవల ఆప్‌ను వీడి బీజేపీలో విలీనమవుతున్నట్లు ప్రకటించారని, వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ తాను ఛైర్మన్ రాధాకృష్ణన్‌కు ఒక పిటిషన్ సమర్పించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఇదిలాఉంటే, తాము నిబంధనల ప్రకారమే నడుచుకుంటున్నామని ఎంపీ రాఘవ్ చద్దా తెలిపారు. "రాజ్యసభలోని ఆప్‌కు చెందిన మూడింట రెండు వంతుల మంది సభ్యులమైన మేము, భారత రాజ్యాంగ నిబంధనలను అనుసరించి బీజేపీలో విలీనమవ్వాలని నిర్ణయించుకున్నాము" అని రాఘవ్ చద్దా విలేకరుల సమావేశంలో పేర్కొన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో విలీనమవ్వాలని నిర్ణయించుకున్న రాఘవ్ చద్దా, మరో ఆరుగురు ఎంపీలకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం స్వాగతం పలుకుతున్నట్టుగా పేర్కొన్నారు. రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏడుగురు ఆప్ ఎంపీలు బీజేపీలో విలీనమవడాన్ని ఆమోదించారని తెలిపారు. ఇప్పుడు రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీలు బీజేపీ పార్లమెంటరీ పార్టీలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. బీజేపీలో చేరిన ఏడుగురు ఎంపీల ప్రవర్తనను ప్రస్తావించారు. వారు ఎన్నడూ ఎలాంటి క్రమశిక్షణా రాహిత్యానికి గానీ, అసమంజస ప్రవర్తనకు గానీ పాల్పడలేదని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలోని దేశ నిర్మాణానికి కృషి చేస్తున్న ఎన్డీఏకు స్వాగతం తుక్డే-తుక్డే ఇండి అలయన్స్‌కు వీడ్కోలు అని కూడా కిరణ్ రిజుజు ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. ఏడుగురు ఎంపీల విలీనంతో రాజ్యసభలో బీజేపీ బలం పెరిగింది. దీంతో ఎన్డీయే బలం 148కి చేరింది. రాజ్యసభలో ఎన్డీయే బలం బీజేపీ 113, టీడీపీ 2, జేడీ (యూ) 4, శివసేన 2, ఆర్ఎల్‌డీ 1, జేడీ(ఎస్) 1, ఏజీపీ 1, ఎన్‌సీపీ 4, ఏఐఏడీఎంకే 5, ఆర్‌పీఐ (అథవాలే) 1, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఉపేంద్ర కుష్వాహా పార్టీ) 1, యునైటెడ్ పీపుల్స్ పార్టీ (లిబరల్) 2, స్వతంత్ర రాజ్యసభ ఎంపీ కార్తికేయ శర్మ, ఎంఎన్ఎఫ్ 1, ఎన్‌పీపీ 1, పీఎంకే 1 ఉన్నారు. బీజేపీలో చేరకపోయినప్పటికీ నామినేటెడ్ సభ్యుల మద్దతు కూడా సాధారణంగా అధికార పక్షానికే ఉంటుంది. ప్రస్తుతం రాజ్యసభలో ఏడుగురు నామినేటెడ్ సభ్యులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరడం రిస్కీ పని

"అవును, అది నిజంగా సాహసోపేతమైనదే" అంటూ బదులిచ్చారు. దీంతో రాహుల్ గాంధీతో పాటు విద్యార్థినులందరూ సరదాగా నవ్వారు. రాహుల్ గాంధీ యువ ఓటర్లతో మమేకవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కాలేజీ విద్యార్థినులతో జరిగిన కార్యక్రమంలో ఈ సరదా సంభాషణ జరిగింది.

# అంబర్పేట్‌లో భారీ అగ్ని ప్రమాదం



**హైదరాబాద్** అంబర్ పేటలో చే నెంబర్ చౌరస్తాలోని మహేంద్ర సర్వీసింగ్ సెంటర్ గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. అధికారులు షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. రెండు ఫైర్ ఇంజన్లతో మంటలార్పుతున్నారు.

## బహుళ పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలి

**తుగ్గలి:** బహుళ పంటల సాగు వైపు రైతులు ముగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏక పంటగా ఉల్లిని సాగు చేయవద్దని రైతులకు ఆయన సూచించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలతో స్వల్ప కాలిక తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లీతే నష్టాల తగ్గుదల,స్థిరమైన ఆదాయాన్ని రైతులకు పొందవచ్చని ఆయన తెలియజేశారు. ఉల్లి పంటను తప్పనిసరిగా సాగు చేయాలన్న రైతులు ఉల్లి పంటను ఏక పంటగా కాకుండా వాము,ఎండుమిరప వంటి పంటలను సాగు చేయాలని,అధిక దిగుబడులను ఇచ్చే రకాలను సాగు చేయాలని, విడతల వారి నాట్లు వంటి పద్ధతులను పాటించడం ద్వారా నష్టాలను అరికట్టవచ్చని ఆయన రైతులకు తెలియజేశారు. అదేవిధంగా అర్హత కలిగిన రైతులు కౌలు గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. ఇతర వివరాలకు తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రాలను సంప్రదించి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.

# వారానికి మించి పెండింగ్ ఉంచొద్దు

**- ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత**

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్** రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల ప్రజావాణి దరఖాస్తులను వారానికి మించి పెండింగ్లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. 226 దరఖాస్తు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికీ వారానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న పలు శాఖలను గుర్తించి వెంటనే క్లియర్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సంబంధిత శాఖకు బదిలీ కావడంలో ఆలస్యమైనా ప్రజావాణి ఆన్లైన్లో దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తుపై తీసుకున్న చర్య గురించి అర్జీదారునికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణం





పెద్దపీట వేస్తోందని, వారి అభివృద్ధి కోసం తాను మరింత నిబద్ధతతో కృషి చేస్తానన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, మైనార్టీల సంక్షేమంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి వల్లే తనకు ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే ఎత్తుపల్లాలను అధిగమిస్తూ ప్రజాసేవలో ముందుంటానని ఈ సందర్భంగా అజారుద్దీన్ స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కోదండరాం మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో తాను భాగమై, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు ఎట్టకేలకు తెరపడింది. గవర్నర్ కోటా కింద పెండింగ్‌లో ఉన్న 2 ఎమ్మెల్సీ పదవుల నియామక ఫైల్‌పై గవర్నర్ శివ్‌ప్రతాప్ సంతకం చేయడంతో మంత్రి అజారుద్దీన్ పదవీ గండం నుంచి గట్టెక్కారు. గత ఏడాది ఆగస్టు 30న ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన అప్పటి నుండి రాజ్‌భవన్‌లో పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పరిణామం మంత్రి అజారుద్దీన్‌కు అత్యంత కీలకంగా మారింది. శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యత్వం లేకుండానే ఆయనను రాష్ట్ర ప్రభుత్వం మంత్రిగా ప్రమాణం చేయించింది. నిబంధనల ప్రకారం 6 నెలల గడువులోగా ఏదైనా సభలో సభ్యుడిగా ఎన్నికవ్వాల్సి ఉండగా, ఆ గడువు ముగిసే సరిగ్గా కొన్ని రోజుల ముందు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులకు ఆమోదం తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది. గవర్నర్ నిర్ణయంతో అటు ప్రభుత్వం, ఇటు అజారుద్దీన్ కు ఊరట లభించింది. దీంతో ఆయన మంత్రి పదవికి ఎదురైన సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి.

# విధుల్లో చేరిన ట్రైనీ ఐఏఎస్ సాయి శివాని



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( ఏప్రిల్ 27) : హనుమకొండ జిల్లాకు శిక్షణలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ అధికారి సాయి శివాని సోమవారం హన్మకొండ కలెక్టరేట్ లో విధుల్లో చేరారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పలువురు అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.శిక్షణ కాలంలో భాగంగా పరిపాలన, రెవెన్యూ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందేందుకు ట్రైనీ కలెక్టర్ సాయి శివాని వివిధ శాఖల పనితీరును పరిశీలించనున్నారు.

# 108 జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉద్యోగాలు.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్.**



పెద్దపల్లి :ఏప్రిల్,27 (తెలంగాణ వాణి ప్రతినిధి )జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అత్యవసర అంబులెన్స్ సేవల్లో ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ (ఈ ఎం ఈ జిల్లా మేనేజర్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు బీటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) పూర్తి చేసి ఉండాలి. సంబంధిత రంగంలో కనీసం మూడు సంవత్సరాల అనుభవంతో పాటు ఆటోమొబైల్ రంగంలో పని చేసిన అనుభవం ఉండాలి. అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని తెలిపారు.అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యే సమయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ కాపీలు, అనుభవ ధృవపత్రాలు ఇతర అవసరమైన పత్రాలు వెంట తీసుకురావాలని ఇంటర్వ్యూ స్థలం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి, కరీంనగర్ తేదీ 02-05-2026 (శనివారం) ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు మరిన్ని వివరాల కోసం 91007 99699 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# ఇంటర్మీడియట్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి ఆశీస్సులు తెలిపిన ఎంపీ రవిచంద్ర



హన్మకొండ (తెలంగాణ వాణి) ఇంటర్మీ డియట్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన అర్చన ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యస భ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆశీర్వదించారు. ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్ కుమార్తె అయిన అర్చన హన్మకొండలోని రెసోనన్స్ జూనియర్ కాలేజిలో ఏంపీసీ చదివి ఇటీవల వెల్లడించిన ఫలితాల లో మొత్తం 1000 మార్కుల కు గాను 965 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా అర్చన తన తండ్రి కిరణ్ తో పాటు ఎంపీ రవిచంద్ర,ఆయన పెద్దన్న కిషన్ లను కలిశారు, వారిద్దరు ఆమెకు మిఠాయి తినిపించి శు భాకాంక్షలు తెలిపి తర్వాత చేయబోయో ఉన్నత విద్యలో ఇంకా మెరు గైన ఫలితాలు సాదించాలి అని ఆశీర్వదించారు.

# పిల్లల దత్తతపై విస్తృత అవగాహన కల్పించాలి

**- కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ (తెలంగాణ వాణి) శిశువులు, చిన్నారుల దత్తత విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో "పిల్లల భద్రత, రక్షణ – సే నో టు డ్రగ్" అనే అంశంపై నిర్వ హిస్తున్న కార్యక్రమంలో భాగంగా దత్తత అవగాహన హెల్ప్ డెస్క్ ను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల భద్రత సంక్షేమం కోసం చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అని తెలిపారు.ఈ సహాయ కేంద్రం ద్వారా శిశు గృహ,బాలసద నం నుండి దత్తత ఎలా తీసు కోవాలో ప్రజలకు వివరిస్తామ ని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి తెలిపారు. రక్తసంబంధీకులనుండి దత్తత తీసుకున్నప్పటికీ అది చట్ట బద్ధంగా ఉండాలని అన్నారు. ఏవిధమైన దత్తత ఎలా తీసుకోవాలో తెలియజేస్తూ పూర్తి సహకారం అందించేం దుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 108 దత్తతలు విజయవంతంగా పూర్తయ్యా యని,వాటిలో 6 అంతర్జా తీయ దత్తతలు ఉన్నాయని అన్నారు.దత్తతకు సంబంధిం చిన మరిన్ని వివరాల కోసం ప్రజలు 1098 (చైల్డ్‌లైన్) లేదా 9490881098 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,సి డబ్ల్యు సి చైర్ పర్సన్ ధనలక్ష్మి,జిల్లా బాలల సంరక్షణ అధికారి పర్వీన్, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ,డిపిఓ జగదీశ్వర్, సిడబ్ల్యుసి సభ్యులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో అందరూ బాధ్యతగా పాల్గొనాలి

**జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎస్ శివకుమార్**



కరీంనగర్ (తెలంగాణ వాణి) జనగణన లో భాగంగా చేపట్టిన స్వీయ గణనలో అందరూ బాధ్యతగా పాల్గొనాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమా ర్ పిలుపునిచ్చారు.సోమ వారం కరీంనగర్ కోర్టు కాంప్లెక్స్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి స్వయంగా ఆన్లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకుని స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ జనాభాగణన కీలక జాతీయ కార్యక్రమమని తెలిపారు.ఈ కార్యక్రమం దేశంలోని జనాభా వారి, సామాజిక ఆర్థిక పరిస్థి తులపై సమగ్ర సమాచారం అందించడంతోపాటు సమర్థ వంతమైన ప్రణాళిక అమలు కు దోహదపడుతుందని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలోని ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వీయ గణన చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్ జిల్లా సెన్సెస్ ఇన్చార్జి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యసనాలకు బానిసలు కావద్దు



మందమర్రి టౌన్ ఏప్రిల్ 27 (తెలంగాణ వాణి విలేకరి ) పట్టణంలోని ఐ టి ఐ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మం లో భాగంగా సోమ వారం బాలల భద్రత, మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్స రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించా రు.నేటి యువత దేశ భవిష్యత్తు అని, అటు వంటి వారు మాదకద్ర వ్యాల వంటి చెడు వ్యస నాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించడమే కాకుండా, చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా ఉండాలని, వేధింపులు లేదా అసాంఘిక కార్యక లాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల రవాణా, వినియోగం వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య సమ స్యలపై వివరించారు. ఆపద సమయంలో డయల్ 100 లేదా స్థానిక పోలీసుల సాయం ఎలా పొందాలో వివరించారు. ?ఈ కార్యక్రమంలో మంద మర్రి ఎస్సై నరేష్, కాసి పేట ఎస్సై ఆంజనేయులు లతో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



మందమర్రి టౌన్ (తెలంగాణ వాణి విలేకరి) మందమర్రి ఏరియాలో జనరల్ అసిస్టెంట్‌గా విధు లు నిర్వహిస్తున్న ఎం. శిరీష (కాసి పేట-02 గని) రాజన్న సిరిసిల్లలోని 'తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్' ట్రైడ్స్ లో నిర్వహించిన హెవీ మోటా ర్ వెహికల్ డ్రైవింగ్ శిక్ష ణను విజయవంతంగా పూర్తి చేశారు.30 రోజుల పాటు సాగిన ఈ ప్రత్యేక శిక్షణా కాలంలో ఆమె భారీ వాహనాల నిర్వహణ సురక్షిత డ్రైవింగ్ మెళకు వలను నేర్చుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ తన కార్యాలయంలో సోమవారం ఏరియా జి ఎం రాధకృష్ణ,ఏ ఐ టి యు సి గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య లు శిరీషకు కోర్సు పూర్తి చేసినట్లు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జీ.ఎం మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణిం చాలని మహిళా ఉద్యో గులు నిత్యం చేసే పను లకే పరిమితం కాకుండా, ఇలాంటి సాంకేతిక, నైపుణ్యంతో కూడిన రంగాల్లో శిక్షణ పొందడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్య క్రమంలో ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అశోక్, ఏఐటీయూసీ రామకృ ష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఆఫీస్ సూప రింటెండెంట్ రాజలింగు, జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, జి.ఎం ఆఫీస్ ఏఐటీయూ సీ ఫిట్ సెక్రటరీ గీతిక, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, ఏరియా ఉన్నతాధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలు విలవిల.!




హనుమకొండ (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్) తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నల్లగొండ, ఆదిలాబాద్, భద్రాద్రి, కొమురంభీంలలో 44 డిగ్రీలు, సిద్దిపేట, మెదక్, నారాయణపేట, నాగర్ కర్నూలు, సూర్యాపేట, ములుగు, కరీంనగర్ జిల్లాల్లో 43 డిగ్రీలు, ఖమ్మం, భూపాలపల్లి, హనుమకొండ, గద్వాల, సిరిసిల్ల, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్‌లో 43 డిగ్రీలు, రంగారెడ్డి, వనపర్తి, యాదాద్రి, మేడ్చల్‌లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే ఏపీలోనూ 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మర్కాపురం, నంద్యాలలో అత్యధికంగా 44 డిగ్రీలు, కడప, కర్నూలు, పల్నాడు జిల్లాల్లో 43 డిగ్రీలు, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష మెటీరియల్ అందజేత



చౌటుప్పల్ (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా (ఐఐటి, జేఈఈ, నీట్, ఈపీసెట్) 45 రోజులు విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా సోమవారం రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మెటీరియల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్పర్సన్ పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, విద్యార్థులకు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు ఉపయోగించుకుని ఎంసెట్, ఐఐటి,నీట్ లో మంచి ర్యాంకులు సాధించి రత్నం ఫౌండేషన్ కు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉచిత విద్యను అందిస్తున్న రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు మల్లేష్ ని మరియు అధ్యాపక బంధాన్ని చైర్పర్సన్ అభినందించారు. ప్రస్తుత పరిస్థితిలో ఎంతోమంది ధనవంతులు ఉన్నా కూడా విద్య ఉచితంగా ఇవ్వడం లేదు. ముందుచూపుతో రత్నం ఫౌండేషన్ విద్యని ప్రాధాన్యంగా తీసుకొని నిరుపేద విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు యాదాద్రి దబ్బటి శేఖర్, అధ్యాపకులు యు గణేష్ , సనా , సురేఖ సౌమ్య, శిరీష , సిరి, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రచారం నిర్వహించాలి

మందమర్రి టౌన్ (తెలంగాణ వాణి విలేకరి) సమాచార హక్కు చట్టం, 2005 అమలులో పార దర్శకత పెంపొందించేం దుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సమాచార హక్కు వికాస సమితి సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవ స్థలో సమాచార హక్కు చట్టం అత్యంత కీలక మైందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ చట్టంపై సరైన అవగాహన లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రభు త్వం ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించేం దుకు విద్యా కార్యక్రమాలు, శిక్షణలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నిబంధనలను సమర్థంగా అమలు చేస్తే ప్రభుత్వ పనితీరులో పారదర్శకత పెరిగి, అవినీతి తగ్గి, ప్రజలకు సేవలు వేగంగా అందుతాయన్నారు.

# ఫిర్యాదులకు సత్వరమే విచారణ



జగిత్యాల (తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు పలు ఫిర్యాదులను పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల మహోత్సవానికి ఆహ్వానం



ధర్మారం (తెలంగాణ వాణి ) మండల కేంద్రమైన ధర్మారం గౌడ సంఘం ఆధ్వర్యంలో మే 5వ తేదీన జరగనున్న ఎల్లమ్మ పట్నాల మహోత్సవానికి అధికారులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సోమవారం అధికారులు, నాయకులకు పట్నాల మహోత్సవ కరపత్రాన్ని అందించి ఆహ్వానం పలికారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ యేడు ప్రత్యేకంగా పెద్ద ఎత్తున పట్నాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం మండల తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ అధికారి వేముల సుమలత, విద్యుత్ శాఖ ఏఈ ప్రణయ్ కుమార్, స్థానిక సర్పంచ్ దాగేటి రాజేశ్వరి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి గుమ్ముల రాజేందర్, తదితరులను కలిసి జాతర మహోత్సవ కరపత్రాన్ని అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పి రాజేశం గౌడ్, నాయకులు బొమ్మగాని సతీష్ గౌడ్, గాజుల రాజు గౌడ్, నాడెం శ్రీనివాస్ గౌడ్, బొమ్మగాని చంద్రమౌళి గౌడ్, బొమ్మగాని మురళి గౌడ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు సాంస్కృతిక నిలయాలు

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మారం (తెలంగాణ వాణి) దేవాలయాలు సాంస్కృతిక నిలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉండి దేశ సమైక్యతకు ఎంతో తోడ్పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ప్రత్యేక ఆధ్యాత్మిక క్షేత్రం అమృత్సర్ లోని స్వర్ణ దేవాలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పంజాబ్ లోని చండీగఢ్లో జరుగుతున్న చింతల్ శివర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై, అక్కడ అమలులో ఉన్న సంక్షేమ పథకాలు విద్యా విధానం గురించి సభలో వివరించారు. అనంతరం అమృత్సర్ చేరుకొని ముందుగా గురుద్వారా లోని పవిత్ర సరస్సులో శుద్ధి స్నానం చేసి తర్వాత స్వర్ణ దేవాలయంలోకి ప్రవేశించి గురునాథ్ సాహిబ్ కు నమస్కరించి, దేశం,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను సాధారంగా ఆహ్వానించి ఆలయ విశిష్ట చరిత్రను గురించి వివరించారు. అనంతరం లాంగర్ సేవలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ రాష్ట్ర ఫోటో కాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరానికి చర్యలు తీసుకోవాలన్న అదనపుకలెక్టర్



మెదక్ జిల్లా ఏప్రిల్ 28: (తెలంగాణ భవాని ప్రతినిధి) సోమవారం రోజున ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించినప్పుడు బాధితులలో పోలీసుల పట్ల గౌరవం

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ ( తెలంగాణ వాణి ప్రతినిధి) పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ వద్దకు జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారుల విచ్చేసి నేరుగా తమ సమస్యలను తెలియజేశారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ నేరుగా పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి పరిష్కరించాలని సూచించారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించినప్పుడు బాధితులలో పోలీసుల పట్ల గౌరవం నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులు అందజేసిన వారిలో భూ ఆక్రమణలు, కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, వివిధ కేసుల పట్ల ఉన్న సమస్యలు బాధితులు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరి సమస్యను క్షుణంగా విశ్లేషించి నిజమైన బాధ్యతనికి న్యాయం చేకూర్చడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన, గంజాయి, గుడుంబా, మదకద్రవ్యాలపై ఎలాంటి సమాచారం ఉన్న నేరుగా జిల్లా ఎస్పీ చే నిర్వహించబడుతున్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల సమాచారం ఉన్న తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో భాగంగా స్వీయ గణన ప్రారంభం

### మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

జగిత్యాల (తెలంగాణ వాణి ప్రతినిధి) జనగణన--2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను సోమవారం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో స్వీయ గణనపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జనగణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన, రెండవ విడతలో జనాభా గణన నిర్వహిస్తారని వివరించారు. ఆధునిక డిజిటల్ సాంకేతికత ద్వారా ఖచ్చితమైన, పారదర్శకమైన డేటా సేకరణ జరుగుతుందని, ఇందుకోసం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.జనగణన లో భాగంగా ఈ నెల 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించబడిందని, ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు జనాభా అధికారులు స్వీయ గణన చేసుకునే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

### కలెక్టరేట్లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు

జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయాలలో జనగణన అవగాహన కోసం ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయబడినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్ల వద్ద ఫోటోలు తీసుకొని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకోవడం ద్వారా మరింత అవగాహన పెంపొందించవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ స్వయంగా సెల్ఫీ పాయింటును సందర్శించి ఫోటోలు దిగారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత, జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజ గౌడ్ మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు సెల్ఫీ పాయింటు దగ్గర ఫోటోలు దిగారు.

### స్వీయ గణన చేసిన జిల్లా కలెక్టర్

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్వయంగా వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి స్వీయ గణన పూర్తి చేసినట్లు తెలిపారు. 5 నుండి 10 నిమిషాల్లో స్వీయ గణన పూర్తవుతుందని, అధికారులు మరియు వారి సిబ్బంది ముందుగా తొందరగా స్వీయ గణన పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రజలందరూ ఇదే విధంగా ముందుకు వచ్చి స్వీయ గణనలో ఉత్సాహంగా పాల్గొనాలని, వారి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్వయంగా మాట్లాడుతున్న వాయిస్ సందేశాల ద్వారా జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాలలో ఈ వాయిస్ సందేశాలను విస్తృతంగా ప్రసారం చేసి ప్రతి ఇంటికీ సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మే 10వ తేదీ వరకు హ్ట్ట్ప్స్://ౕఎ.ఎవఅంబం.గ్రీజ.అఅ వెబ్సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక మొబైల్ నెంబర్ ఉపయోగించి 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసి సమీక్ష అనంతరం సమర్పించాలని సూచించారు. వివరాలు పూర్తి చేసిన తరువాత హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ఐడీ నెంబర్ వస్తుందని, దానిని భద్రపరచుకోవాలని తెలిపారు.మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు ఇంటికి వచ్చినప్పుడు




ఈ ఐడీ నెంబర్ అందించాలని, అవసరమైతే మార్పులు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు సరైన, నిజమైన సమాచారం అందించాలని కోరారు.జనాభా ప్రాతిపదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా ప్రజలను కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పురోగతిపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రుల సమీక్ష

ఆదిలాబాద్ ( తెలంగాణ వాణి ప్రతినిధి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. హిమాయత్నగర్లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆత్మగౌరవ ప్రతీక. నిర్మాణ ప్రక్రియలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్లో పెట్టవద్దు. ఏ ఒక్క ఫైలు కూడా అధికారుల వద్ద వారం రోజుల కంటే ఎక్కువ సమయం ఉండకూడదు అని స్పష్టం చేశారు. సిబ్బంది కొరత ఉంటే తక్షణమే అధికారులను డిప్యుటేషన్పై తెచ్చుకొని పనులను పరుగులు పెట్టించాలని సూచించారు. ప్రతి దశలోనూ పనులను 'క్లోజ్లీ మానిటర్' చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని ( బేస్మెంట్ లెవెల్) స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాలు లేదా బ్యాంకుల నుంచి రుణం అందేలా చర్యలు తీసుకోవాలని, దశల వారీగా హౌసింగ్ కార్పొరేషన్ నుంచి మంజూరయ్యే నిధుల ద్వారా రుణం తీర్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఎంపీలు గడ్డం నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు తదితరులు పాల్గొని జిల్లాలోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఇళ్ల మంజూరు,




పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

## 'ఆఫ్టర్ కేర్' కార్యక్రమం ఒక గొప్ప వరం

### జిల్లా సంక్షేమ అధికారి మిల్కా



ఆదిలాబాద్ (తెలంగాణ వాణి ప్రతినిధి) చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ల నుండి 18 ఏళ్లు నిండి బయటకు వచ్చే యువత సమాజంలో స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆఫ్టర్ కేర్' కార్యక్రమం ఒక గొప్ప వరమని జిల్లా సంక్షేమ అధికారి మిల్కా పేర్కొన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనాథ యువత 18 ఏళ్లు నిండిన తర్వాత ఒంటరితనం, అభద్రతా భావానికి గురికాకుండా వారికి సామాజికంగా, మానసిక ధైర్యాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. సొంత ఇల్లు లేని యువతీ యువకులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో సురక్షితమైన నివాస సౌకర్యం కల్పించడంతో పాటు, వారి ఆసక్తిని బట్టి వివిధ రంగాల్లో వృత్తి విద్యా శిక్షణ ఇప్పించి నైపుణ్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం యువత ఉపాధి లేదా స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం రుణ సదుపాయాలు, ఇతర ప్రోత్సాహకాలను అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని, జిల్లాలోని సీసీఐల నుంచి బయటకు వచ్చిన అర్హులైన యువత, సంబంధిత స్వచ్ఛంద సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు ఆదిలాబాద్లోని జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్, టీబీ నియంత్రణ అధికారి సుమలత, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్, సైకియాట్రిస్ట్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొని పథకం అమలుపై తమ సూచనలు చేశారు.

## పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోండి

### మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్



మంచిర్యాల (తెలంగాణ వాణి) పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆఫ్టర్ కేర్ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత,రక్షణ వారాన్ని మే 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు పైన సోమవారం రోజున చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ లో ఉన్న పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, కుల దృవీకరణ, బ్యాంక్ ఖాతా, జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణకు ఉద్యమం

### హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్



వనపర్తి : ఏప్రిల్ 27, (తెలంగాణ వాణి ప్రతినిధి) భారతదేశంలో గో ఆరాధన, గో సంరక్షణ ప్రపంచ మానవాళికి మేలు చేస్తాయని హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ పేర్కొన్నారు. ఆవులు, ఎద్దులను వధించకూడదనే డిమాండ్తో గో సమ్మాన్, ఆహ్వాన్, అభియాన్ ఆధ్వర్యంలో హిందూ వాహిని నేతలు పోరాటానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ, భారతదేశంలో గో ఆరాధన, గో సంరక్షణ ప్రపంచ మానవాళికి మేలు చేస్తాయని పేర్కొన్నారు. మనిషి జీవనానికి ఆవులు, ఎద్దులు ఎంతో ముఖ్యమని, వ్యవసాయానికి మాత్రమే కాకుండా గోమూత్రం, ఇతర ఉత్పత్తుల ద్వారా సేంద్రియ వ్యవసాయం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హిందువులకు ఆవు ఆరాధ్యదైవమని, గోవులో సకల దేవతలు నివసిస్తారని విశ్వాసం ఉందన్నారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గో ఆరాధన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 27న గో ఆరాధన దినోత్సవంగా నిర్వహిస్తూ మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు పంపించేందుకు స్థానిక ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు గో చట్టం అమలు చేయకపోతే, గో పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. తదనంతరం వనపర్తి ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ సంస్థకు చెందిన వనపర్తి, గద్వాల్ జిల్లా ఇన్చార్జ్ హేమంత్, విశ్వక్సేన గోశాల ట్రస్ట్ రామచార్యులు, హిందూ వాహిని పట్టణ కన్వీనర్ నంద, మణి, నిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి మారుపేరు మున్సిపాలిటీ

## పార్కుల పేరుతో కోటానుకోట్ల ఖర్చు

## సూరవరం ప్రతాపరెడ్డి పార్కు అందుకు నిదర్శనం



వనపర్తి : ఏప్రిల్ 27, (తెలంగాణ వాణి ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రంలో మార్నింగ్ వాక్ కు వెళ్తున్న ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు సూరవరం ప్రతాపరెడ్డి పార్క్ ను చూసి అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతూ, ప్రజల సొమ్ము గాలికి వదిలేస్తూ, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన ఉన్న పత్రికా సంపాదకుడు, రచయిత, వనపర్తి మొదటి ఎమ్మెల్యే అయిన సురవరం ప్రతాపరెడ్డి పార్కు నిర్లక్ష్యంగా వదిలి వేయడం చూస్తే అర్థం అవుతుంది. మిగతా పార్కుల పరిస్థితి అనీ ఎత్తి చూపుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న ఈ పార్క్ ను స్థానిక ఎమ్మెల్యే వెంటనే పరిశీలించి పార్కును అభివృద్ధి చేయాలని, పార్కును అభివృద్ధి చేసి అక్కడ కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేసి, మధ్యలో రేకులతో నీడ కల్పించాలని, ఈ పార్కును సీనియర్ సిటిజన్స్ కు అప్పజెప్పాలని దాని నిర్వహణ వారే చూసుకుంటారని, అఖిలపక్ష ఐక్యవేదిక తరపున జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యేకి అఖిలపక్ష ఐక్యవేదిక తరపున డాక్టర్ సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జూలూరుపాడు: ఏప్రిల్ 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి): మండలం కేంద్రంలోని యల్లంకి సత్యనారాయణ నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈమేరకు పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించి అన్ని వర్గాలను ఏకం చేశారని పేర్కొన్నారు. అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు ఇప్పటికీ ఎప్పటికి తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీ రామ రక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యదళపల్లి వీరభద్రం, మాజీ సొసైటీ డైరెక్టర్ భూక్యా జోహార్ లాల్, గుండెపూడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, బుడిపూడి ప్రభాకర్ ఇల్లంగి తిరుపతి పోతురాజు రామారావు పురస్తపురవు రామకృష్ణ, బండారి వెంకయ్య, బుడిపూడి ప్రతాప్, పోతురాజు కృష్ణ, ఈసాల వెంకటేష్, ముకేష్ చందు మరియు తదితరులు నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# జనగామ-చేర్యాల-కడవేర్గు- రాం సాగర్ -జె.బి.ఎస్ కు నూతన బస్ సర్వీస్ ప్రారంభం




సిద్దిపేట జిల్లా (తెలంగాణ వాణి ప్రతినిధి) ఏప్రిల్.27 సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామానికి ప్రయాణికుల అవసరాల దృశ్య జనగామ డిపో వారి ఆధ్వర్యంలో చేర్యాల కడవేర్గు రాంసాగర్ కొమురవెల్లి దేవాలయం కొమురవెల్లి కమాన్ నుండి కుకునూరుపల్లి ప్రజ్ఞాపూర్ గౌరారం తుర్కపల్లి సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ నూతన బస్ సర్వీస్ ద్వారా కడవేర్గు, రాంసాగర్, కొమురవెల్లి మల్లన్న భక్తుల ప్రయాణికులకు ఎంతో అవసరం పడుతుందని వారన్నారు. గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ మరియు ఉప సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఈ నూతన బస్ సర్వీస్ ప్రారంభం వల్ల ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు మరియు పెద్దరాజుపేట పోతిరెడ్డిపల్లి ప్రజలు ప్రయాణికులు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ సూవర్ణ అవకాశం మా గ్రామాలకు కలిగించినందుకు జనగామ డిపో అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జనగామ నుండి రాంసాగర్ ఈ నూతన బస్ గ్రామానికి రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసినిరు. సర్పంచ్ మరియు ఉప జనగామ డిపో అధికారులకు గ్రామ ప్రజలు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడవేర్గు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బతో మృతి చెందిన రైతు ఓదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## హుస్నాబాద్ ఆర్డీఓ కు బీఆర్ఎస్ వినతి పత్రం



హుస్నాబాద్ (తెలంగాణ వాణి) హుస్నాబాద్ పట్టణం ఆరెపల్లి కు చెందిన రైతు నమిలికొండ ఓదయ్య తను కష్టపడి పండించిన ధాన్యం పంటను అమ్ముకోవడానికి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాని తీసుకవెళ్ళగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోనే దాదాపు వారం రోజుల పాటు గడిపినారు ఈ మధ్య కాలం లో ఎండలు ఎక్కువ తీవ్రత తో ఉన్నాయి దాని వలన రైతు ఓదయ్య కీ వడ దెబ్బ తగలడం తో ఆసుపత్రి లో చేర్చినప్పటికీ ఓదయ్య మృతిచెందారు, రైతు మృతి పట్ల బీ ఆర్ ఎస్ నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు,కుటుంబం లో పెద్ద దిక్కును కోల్పోయారని వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వన్ని కోరారు, ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జునరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎమ్ ఏ అన్వర్ పాషా సీనియర్ నాయకులు వంగా వెంకట్రాంరెడ్డి అలుమల్ల ప్రభాకర్ రెడ్డి యాస శ్రీనివాస్ మేకల వికాస్ యాదవ్ బోడ శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు

# దవాఖానా కట్టిస్తరా ఖబ్జా పెట్టదలచిన వాళ్ల కొమ్ముగాస్తరా?

## సర్పంచ్ మల్లం రవిందర్ గౌడ్ డిమాండ్



చిల్పూర్ (తెలంగాణ వాణి ప్రతినిధి) ఎంకి పెళ్లి సుబ్బి సావుకు రావడమంటే ఇదేనేమో గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించడానికి చేసే ప్రయత్నాలు ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్న పరిస్థితి జనగామ జిల్లా చిల్పూర్ మండలం కృష్ణాజీగూడెంలో నెలకొన్నది. అక్కడ ప్రభుత్వం నిర్మించాలని తలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విషయంలో రాజకీయ రంగు పులుముకున్నది. గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడానికి మీరు కుట్ర చేస్తున్నరంటే మీరు కుట్ర చేస్తున్నరని గ్రామంలోని ఇరువర్గాలు ఎత్తుకు పై ఎత్తు యేస్తున్నవి. సాధారణంగా"కుక్క తోకను ఆడిస్తుంటది!కానీ కృష్ణాజీగూడెంలో తోకే కుక్కను ఆడిస్తుంటదని"ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని అటకెక్కించడానికి జరుగుతున్న పరిణామాలను చూసి ప్రజలు విస్మయం చెందుతున్నరు. ఒక వర్గం ఏఈ ని నిర్మాణం చేయడానికి అవసరమైన మార్కింగ్ ఇవ్వకుండా నిలిపివేస్తే,మరొక వర్గం ఇంజినీరింగ్,జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్న పరిస్థితి నెలకొన్నది. ఏళ్ళ తరబడి కొనసాగుతున్న తాకులాటను ప్రభుత్వాధికారులు పరిష్కరించకుండా తమాషా చూస్తున్నరని ప్రజల్లో చర్చ జరుగుతున్నది. ఈ పరిణామం వల్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి,ప్రభుత్వానికి మచ్చ తెచ్చే ప్రమాదం పొంచి ఉన్నది. గ్రామంలో జరుగుతున్న చిల్లర రాజకీయ తతంగం ప్రభుత్వం మీద వ్యతిరేకతకు,శాంతి భద్రతలకు విఘతానికి దారితీసే పరిస్థితి చెలరేగేలా మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్నది. గ్రామ అభివృద్ధి విషయంలో వర్గాల మధ్య ఆధిపత్య పోరు చిలికి చిలికి గాలివానై తుఫాన్ గా మారే ప్రమాదం కొనసాగుతున్నది. ప్రతిపక్ష సర్పంచ్ ను గెలిపించి నందుకు కక్షగట్టి అధికార పార్టీ సైందవులలా గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్నదని, ధవాఖానా నిర్మాణానికి సహకరించాలని, నిత్యం కలెక్టర్ ఆఫీస్ మెట్లు ఎక్కానాం, దిగానాం, ఆర్డీఓ ఆఫీస్ కు వెళ్ళానాం, మళ్ళానాం అన్నట్లు చెప్పులరిగేలా తిరిగినా,జిల్లా అధికారులు కరుణించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని, పక్షపాతంగా వ్యవహరిస్తున్న స్టేషన్ ఘనాపూర్ ఆర్డీఓ, ప్రజలకు ఆరోగ్యం అందించడానికి బాధ్యత వహించవలసిన ఉన్నతాధికారి జిల్లా కలెక్టర్ చట్టాన్ని అమలు చేస్తరో కాలరాస్తుంటే, నోరు మూస్తరో పత్రికా ముఖంగా స్పష్టంగా ప్రకటించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నరు.

# మూవీ ఫిట్నెస్ ప్రారంభించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ (తెలంగాణ వాణి) 127 రంగారెడ్డి నగర్ డివిజన్ శివాజీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన "యూవి ఫిట్నెస్" ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి బిజీ లైఫ్ లో శారీరక ధృఢత్వం ఎంతో అవసరమని, శారీరక దృఢత్వం పెంపొందించడంలో ఫిట్నెస్ స్టూడియో లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు గౌసుద్దీన్, రవి, సంతోష్, యాదిరెడ్డి, సురేష్, వెంకటేష్, మాధవరెడ్డి, అబ్దుల్ రహీం, క్రాంతి యాదవ్, ఓంకార్ రెడ్డి, కార్తిక్ గౌడ్, సతీష్ గట్టొజీ, కొండా శ్రీను, ఎర్వ సాయి, అలావుద్దీన్, రమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వేములవాడ (తెలంగాణ వాణి ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేములవాడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జై తెలంగాణ , జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసుకున్నామని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోసపడుతున్నారని , తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ప్రజలంతా బాపు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో ,తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో ఉద్యమం కొనసాగిందని గుర్తు చేశారు. 26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనాకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే పదాలకే కొత్త భాష్యం చెబుతూ దేశానికే మార్గదర్శకంగా బీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుకై వినతి

## కలెక్టర్ ను కలిసిన తెలంగాణ సాంస్కృతిక సారధి గుమ్మడి వెన్నెల



మెదక్ (తెలంగాణ వాణి) మెదక్ తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్ సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో రావడం జరిగింది. జిల్లాలోని అంబేడ్కర్ పూలే గద్దర్ లాంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటుకై నిర్మాణ క్రమంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సమస్యలు లేని స్థలములోని ఏర్పాట్లు చేసుకునే విధంగా సహకరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి అధ్యక్షులు బొమ్మల మైసయ్య, నాగసన్పల్లి సర్పంచ్ దండెశీ సుశీల,దళిత సంఘాల నేతలు ఆకుల పెంటయ్య మాసాయిపేట మల్లేశం, దుబాసి సంజీవ్ నాసన్పల్లి దుర్గయ్య, నరహరి వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి..

## కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 27 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) : పిల్లలు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 'బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ'వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. మహిళా,శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు పోలీస్,వైద్య ఆరోగ్య, విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్ కిట్లు, ఆట పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రామాల్లోని మూడు నుండి ఆరేళ్ల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం అందించే పాలు, కోడిగుడ్లు, బాలామృతం వంటి పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు, ఆట పరికరాలు పంపిణీ చేశామని, ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువును కొలిచి, ఎదుగుదల లోపం ఉన్న వారికి ఆర్.బి.ఎస్.కే వాహనాల ద్వారా ప్రత్యేక వైద్యం అందిస్తామని అన్నారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాలని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకుంటారని, మాదకద్రవ్యాలకు బానిసలైతే శారీరక, మానసిక, ఆర్థిక నష్టాలు తప్పవని అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సెలవుల్లో ఇంట్లో తల్లిదండ్రులకు సహాయం చేస్తూ పనులను గమనించాలని సూచించారు. తమ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనదారులు హెల్మెట్ పెట్టుకునేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 6న ప్రారంభించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 12 వరకు జిల్లావ్యాప్తంగా పది శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు, విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు షీ టీమ్ నంబర్ 87126 56425, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 నంబర్లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి రజిత, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సాగర్, సీడీపీఓ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# మే 1 నుండి 10 వరకు మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) వేడుకలు

## అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాహితీ



మెదక్ (తెలంగాణ వాణి) మేడే వేడుకలు మెదక్ జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీమతి సాహితీ తెలిపారు మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి మేడే ఉత్సవాలు నిర్వహణ గురించి సంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మెదక్ జిల్లా మేడే నిర్వహణ కమిటీ అధికారి శ్రీమతి సాహితి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్మికులు మరియు యువత సమీకరణకు మద్దతు ఇవ్వడం సర్వేలు మరియు ప్రచార కార్యక్రమాలలో సహాయపడటం స్థానిక సమన్వయాన్ని సులభతరం చేయడం కోసం 2026 మే డే వేడుకల సందర్భంగా మెదక్ జిల్లాలో 01.05.2026 నుండి 10.05.2026 వరకు (10) రోజుల కార్యాచరణ ప్రణాళికను సహాయక విభాగాల మెప్మా,/పురపాలక సంఘాలు) సహకారంతో నిర్వహించాలని పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నట్లు తెలిపారు.

## సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం : అంబాల రాజేశ్వరరావు



సీతాఫల్మండి (తెలంగాణ వాణి) సీతాఫల్మండిలో సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని అంబాల రాజేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకమత్యమే బలమని కచ్చితంగా నమ్మే వారిలో తాను మొదటి వారని అన్నారు. ఈ అసోసియేషన్ ద్వారా కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించే ఉపయోగపడుతుందని వారు అన్నారు. పరిచయాలు ,కొత్త టెండర్లు, న్యాయపరమైన సలహాలు, బిల్లుల చెల్లింపులు ఆలస్యంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, కార్మికులకు బీమా వారి కుటుంబాలకు ఏదైనా సమస్య వస్తే తోడుగా నిలవడం, మెటీరియల్ కొనుగోలులో రాయితీలు వృత్తిపరమైన గుర్తింపు ఇలా పలు కీలక విషయాలలో సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్యామల హేమ కార్పొరేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, విష్ణువర్ధన్ రెడ్డి, సీతాఫల్మండి జోన్ సభ్యులు నర్సింగ్ రావు, లక్ష్మీ నర్సింలు, రవి, శ్రీనివాస్, యాదగిరి, హుస్సేన్, వెంకటేష్, లక్ష్మణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మే 10 న పటాన్ చెరు లో 10వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు

### ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్ చెరు, ఏప్రిల్ 27, (తెలంగాణ వాణి రిపోర్టర్): మే 10 వ తేదీన పటాన్ చెరు పీవీ నరసింహారావు ఆడిటోరియం కేంద్రంగా ఏర్పాటు చేసిన 10 వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు లోని తన నివాసంలో కరాటే పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడ పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు మార్షల్ ఆర్ట్స్ నిర్వాహకులు రాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుతూ గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

### ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన గో సంరక్షక సంధర్శకులు



జగిత్యాల /బుగ్గారం (తెలంగాణ వాణి విలేకరి) గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మరియు గో రక్షణ చేపట్టాలని కోరుతూ బుగ్గారం పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ లో హిందూ బంధువులు సనాతన ధర్మ ప్రచారకులు కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో జంగ రవి సుంకం, ప్రశాంత్, 10వ వార్డు మెంబర్ ఆకుల శేఖర్, బుక ప్రవీణ్,సాన మల్లేశం, విలసాగరం నందయ్యా,కేతి రెడ్డి, సుంకం నరేష్,జంగ నిరజ్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## 27 ఏప్రిల్ బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గులాబీ జెండా ఎగరవవేత



జగిత్యాల/ బుగ్గారం (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా పార్టీ నాయకుల సమక్షంలో ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉద్యమ గడ్డపై ఉదయించిన సూర్యుడిలా, తెలంగాణను అభివృద్ధి బాటలో నడిపించే ధ్రువతారగా బీఆర్ఎస్ నిలుస్తోంది. సంక్షేమమే ఊపిరిగా, అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసి రాష్ట్ర రూపురేఖలను మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది. దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు కోసం, “రైతే రాజు” అన్న నినాదంతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ నాయకులు అందరు ఉత్సాహంగా జెండా ఎగరవేయడం జరిగింది

## మున్సిపల్ వర్కర్స్ పెండింగ్ పిఎఫ్, ఈ ఎస్ ఐ వెంటనే జమచేయాలి

### సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి



జహీరాబాద్/టౌన్ (తెలంగాణ వాణి ప్రతినిధి) జహీరాబాద్ మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమ చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం రోజు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, ఇప్పటి నుండి అయినా ప్రతినెలా చెల్లించాలని, లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని అవసరమైతే సమ్మెకు దిగుతామని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ పెండింగ్లో ఉండటం మూలంగా కార్మికుల పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికులకు రావాల్సిన సబులు నూనెలు యూనిఫామ్ షూస్ తదితర సౌకర్యాలు కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ఎండలు మండుతున్న తరుణంలో ఒక్క పూట డ్యూటీలను అమలు చేయాలని కోరారు. కలెక్టర్ వెంటనే వివరాలు ఇవ్వాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, నాయకులు లక్ష్మీ, విఠల్, అశోక్, సిద్దమ్మ, సందీప్ తదితరులు ఉన్నారు.

## ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన



రాజపేట (తెలంగాణ వాణి విలేకరి) యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామంలో, మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో,శ్రీ అదరాసు శ్రీధర్ శర్మ వారి పర్యవేక్షణలోశ్రీ పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా రఘునాథపురం భగత్సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో స్వస్తి శ్రీపరాభవ నామ సంవత్సరం వైశాఖమాసం సోమవారం ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు హరే రామ నామ మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన చేస్తూ గ్రామం తిరిగారు. ఈ కార్యక్రమంలో వల్లకాటి బాబురావు సామల భాస్కర్ కటకం సంతోష్,మాదూరి సునంద చేన్న బాల సిద్ధులు,రేగొండ వెంకటేష్ బెజగం ఆత్మలింగశీ లోక శ్రీనివాస్, బింగి శివరాజ్,సామల రమేష్,లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహం నిలిపివేత



నిర్మల్, ఏప్రిల్:27(తెలంగాణ వాణి ప్రతినిధి) నిర్మల్ గ్రామీణ మండలం ఎల్లపల్లి గ్రామంలో జరగాల్సిన ఒక బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం అందుకున్న అధికారులు వెంటనే స్పందించి, సమయానికి చేరుకొని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాల్య వివాహ నిరోధక చట్టం-2006’ ప్రకారం18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకి వివాహం చేయడం నేరం అని వివరించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం వారి విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. బాల్య వివాహాన్ని అడ్డుకున్న వారిలో జిల్లా బాలల సంరక్షణ అధికారిణి దేవి, మురళి, సూపర్వైజర్ మంగళ, సమన్వయకర్తలు నల్ల గంగాధర్, సుప్రియ, శ్రీదేవి, పద్మావతి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్** తెలంగాణ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక మైలురాయి ఏర్పరచుకున్న ప్రాంతీయ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి. ఒక రాజకీయ పార్టీ రాష్ట్ర ఏర్పాటుకై పోరాడిన పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర్ టిఆర్ఎస్ పార్టీ వరుసగా రెండుసార్లు తెలంగాణ ప్రజల మద్దతు పొందిన పార్టీ నేడు 26వ వార్షికోత్సవ సందర్భంగా పార్టీ అధ్యక్షులు కెసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రమంతటా పార్టీ నేతలు జెండా పండగ జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎస్ రావు నగర్ డివిజన్లో రాధిక కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారి నీలం రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సింగిరెడ్డి శిరీష, సోమశేఖర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు కాసమైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి, బేతాళ బాలరాజు, షేర్ మణమ్మ, మురళి పంతులు, ఎస్ ఎ రహీమ్, రమేష్ చారి, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



వనపర్తి : ఏప్రిల్ 27, (తెలంగాణ వాణి ప్రతినిధి): వనపర్తి మార్కెట్ యార్డ్ నందు మెప్మా (మహిళా సంఘం) వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ నాయకులు వరి వేస్తే ఉరే అని రైతులను బెదిరించారు కానీ ప్రజా ప్రభుత్వం వరి వేయటానికి రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలి అని అన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యంను నిలువు దోపిడి చేశారని అన్నారు.రైతు సమస్యల విషయంలో ప్రజా ప్రభుత్వం రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గింజ కొనుగోలు చేస్తాం.కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ అధికారులు, వనపర్తి జిల్లా ఏఐసిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్లు కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా చేసాం

### అర్హులైన ఉద్యోగులకు న్యాయబద్ధంగా క్వార్టర్స్ కేటాయించాం

### ఏరియా జంగల్ మేనేజర్ షాలెం రాజు



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) ఎన్ సి డబ్ల్యు ఏ క్వార్టర్స్ కౌన్సెలింగ్లో క్వార్టర్స్ పొందిన ఉద్యోగులకు అలాట్మెంట్ ఆర్డర్లను అందజేయడం జరిగిందని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ఎన్ సి డబ్ల్యు ఏ క్వార్టర్స్ కౌన్సెలింగ్కు నిర్వహించడం జరిగింది. సూపర్వైజ్ స్టాఫ్కు జనరల్ మేనేజర్, హౌస్ అలాట్మెంట్ కమిటీ, యూనియన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ పొందిన కొంతమంది ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్మెంట్ ఆర్డర్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సంస్థ కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని, విధుల పట్ల మరింత నిబద్ధతతో పనిచేస్తూ సంస్థ ఉత్పత్తి వృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం, నివాస సౌకర్యాల మెరుగుదల కోసం సింగరేణి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, అర్హత, సీనియారిటీ, కేటగిరి ప్రామాణికంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన ఉద్యోగులకు న్యాయబద్ధంగా క్వార్టర్స్ కేటాయించడం ద్వారా సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. హౌస్ అలాట్మెంట్ కమిటీ సభ్యులు, యూనియన్ ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం సాఫల్యవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏజీఎం (పర్సనల్ ) మోహన్‌రావు , ఏజీఎం (సివిల్ ) రామకృష్ణ , ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐ ఎన్ టి యు సి రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవగా మాస్టర్ ఈ కె సేవలు కొనసాగింపు

### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### పాత పాల్వంచలో ఉచిత హోమియో వైద్య శిబిరం

### శిభిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



పాల్వంచ (తెలంగాణ వాణి) మానవసేవే మాధవసేవగా మాస్టర్ ఈ కే సేవలు కొనసాగిస్తున్నాయని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మాస్టర్ ఈకే (ఎక్కిరాల కృష్ణమాచార్య) ఆధ్యాత్మిక సేవా సంస్థ శతాబ్ది మహోత్సవాల సందర్భంగా గ్రామా సేవా యజ్ఞంలో భాగంగా రోగులకు సేవా చేసే సదుపాయం కల్పించారు. సోమవారం పాత పాల్వంచలో 46వ డివిజన్ మైసమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో ఉచిత హోమియో వైద్య శిభిరం నిర్వహించారు. శిభిరాన్ని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రారంభించారు. దేవాలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొని, మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అన్న చందాన ఈకే సేవలు అందరికి శిరోధార్యమన్నారు. ప్రతి ఒక్కరూ మాస్టర్ ఈకే సేవలను, ఉచిత హోమియో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.ఈ సందర్భంగా కొత్వాల దంపతులు ఈకే ట్రస్ట్ సేవకులను, నిర్వాహకులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాస్టర్ ఈకే ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ టీ.రవికాంత్, కే. శ్రీనివాసరావు, వి. ఖాదేంద్రబాబు, రెడ్డి రామారావు, తాటిపల్లి ధనలక్ష్మి, శిభిరం నిర్వాహకులు గడదాసి విజయలక్ష్మి, ఎం.రంగమ్మ, కే. సీతమ్మ, వెంకటలక్ష్మి మేడం, రజిత, వంగా రమేష్, మసనం శరత్, బూసి శ్రీను, కరుకుల సతీష్, చిన్న పండు, గోవిందరావు, మాదిరాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్దికాలంగా ఆకలి తీర్చుతున్న సాధు అన్న సత్రం

**- ఆరాధన ఉత్సవాలలో సాధు అన్న సత్రం నందు భక్తులకు అన్నదానం**

**- ధర్మకర్త బొమ్ము వీరభద్రారెడ్డి**

**బ్రహ్మంగారిమఠం** బ్రహ్మంగారి 333వ ఆరాధన గురుపూజోత్సవ ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి మూడు రోజులపాటు సాధు అన్న సత్రం నందు కులమతాలకు అతీతంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తాదులకు కాదు అన్న సత్రం వంశపారంపర్య ధర్మకర్త బొమ్ము వీరభద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం విరివిగా కొనసాగుతుంది. బ్రహ్మంగారిమఠంలో కులమతాలకతీతంగా ఆరాధనకు వచ్చే భక్తులందరి ఆకలి తీర్చేందుకు తొట్ట తొలుత ప్రారంభించిన సత్రం సాదు అన్న సత్రం. ఇది నాటినుండి నేటి వరకు పరంపరగానే కొనసాగుతున్న అన్నవితరణ వంద సంవత్సరాలు పూర్తయిన మారని సంకల్ప బలం, బ్రహ్మంగారి ఆరాధన భక్తులకు అన్న వసతి తో పాటుగా వేలాదిమంది విద్యార్థులకు విద్యావసతుల నిలయంగా పేరుపడిన సత్రం సాదు అన్న సత్రం.ఇది ప్రస్తుతము బ్రహ్మంగారి క్షేత్రంలో పదుల సంఖ్యలో కులాల పేరుతో అన్న సత్రాలు నిర్వహిస్తున్నప్పటికీ తన ప్రత్యేకతను మాత్రం నిలబెట్టుకుంటున్న సత్రం సాధు అన్న సత్రం.ఈ సత్రం కడప జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో బ్రహ్మంగారి ఆరాధన సమయంలో పెద్ద సంఖ్యలో సాధువులు బ్రహ్మంగారి ఉత్సవాల చూచేందుకు విపరీతంగా తరలి వచ్చేవారు. 100 సంవత్సరాల క్రితం వారికి ఎలాంటి భోజన సదుపాయాలు లేక తీవ్ర ఇక్కట్లకు గురి అయ్యేవారు.

అలాంటి సమయంలో, వారి ఆకలి బాధలను తీర్చాలన్న సదుద్దేశంతో, కులమతాలకు అతీతంగా, కొందరు పెద్దలు తో పాటు బొమ్ము వారి కుటుంబీకులు కలసి సాధువు అన్న సత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి బొమ్ము పెద్ద వీరారెడ్డితో అప్పటి పెద్దలు పూజ్యులు చాటకొండు సుబ్బయ్య, వంకర వీరయ్య గారు సహకారాన్ని అందించారు. సోమిరెడ్డి పల్లె సర్వే నెంబరు 332 /2 లో సుమారు 30 సెంట్ల విస్తీర్ణంలో ఒక సత్రాన్ని నిర్మించడం జరిగింది. ఆ సత్రంలో వంద సంవత్సరాల క్రితం నుండి బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలలో బ్రహ్మంగారు జీవ సమాధి చెందిన వైశాఖ శుద్ధ దశమి రోజు, బ్రహ్మంగారి రథోత్సవం రోజు, మరియు మహా నివేదన రోజు కలిసి మూడు రోజులపాటు భక్తాదులందరికీ అన్న వసతులు కల్పిస్తున్నారు. బ్రహ్మంగారిమఠంలో తొట్ట తొలుత కులమతాలకు అతీతంగా బ్రహ్మంగారిఆరాధన సమయంలో ఎక్కువగా వచ్చే సాధువులతో పాటూ అందరికీ కూడా అన్నవితరణ చేసిన సత్రంగా ఖ్యాతి చెందింది. అంతేకాకుండా మిగిలిన దినాలలో ఈ సత్రం ఖాళీగా ఉండకుండా వేలాదిమంది విద్యార్థులకు విద్యాభ్యాసం చేసేందుకు, అప్పుడు ఎలాంటి వసతి లేని జిల్లా పరిషత్ హై స్కూలు, తదుపరి వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల, హాస్టల్ నిర్వహణకు కూడా సహకరిస్తూ, ఎంతోమంది విద్యార్థులను ఉన్నతాధికారులుగాను, రాజకీయ నాయకుల గాను,, కవులు రచయితలుగా, కళాకారులుగా తీర్చిదిద్దేందుకు, సహాయపడిందని చెప్పవచ్చు. ఇప్పటికీ వంద సంవత్సరాలు గడుస్తున్నా కూడా చెక్కుచెదరకుండా నిలిచింది. ప్రస్తుతం బ్రహ్మంగారి క్షేత్రంలో పదుల సంఖ్యలో అన్నికులాల పేరుతో, అన్న సత్రాలు నిర్వహిస్తున్నప్పటికీ, తన ప్రత్యేకతను మాత్రం ఇప్పటికీ నిలబెట్టుకుంటున్న సత్రం

# మే నెలలో తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయం, అనుబంధ ఆలయాలలో విశేష ఉత్సవాలు

**- మే 1, 15, 22, 29వ తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం**

మే 1న వసంతోత్సవాలలో భాగంగా ఉదయం 9.30 గంటలకు అమ్మవారి స్వర్ణ రథం.– మే 2వ తేదీ అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలు ముగుస్తాయి.– మే 8న ఉత్తరాషాఢ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.శ్రీ సుందరరాజ స్వామి ఆలయంలో..– మే 13న ఉత్తర భద్ర నక్షత్రం సందర్భంగా రాత్రి 7 గంటలకు స్వామివారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి అనుగ్రహించనున్నారు. శ్రీ బలరామకృష్ణ స్వామి ఆలయంలో..– మే 18వ తేదీ రోహిణి నక్షత్రం సందర్భంగా శ్రీ కృష్ణ స్వామివారికి రాత్రి 7 గంటలకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది.శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో..– మే 27న హస్త నక్షత్రం సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామివారికి సాయంత్రం 5 గంటలకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నారు.శ్రీ శ్రీనివాస స్వామి ఆలయంలో..– మే 2, 9, 16, 23, 30వ తేదీలలో శ్రీనివాస స్వామి మూలవర్లకు ఉదయం 8 గంటలకు అభిషేకం.అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో.....– మే 1, 8, 15, 22, 29వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రలంకారణ సేవ, అభిషేకం.– మే 5న ఉదయం 8 గంటలకు అష్టదళ పాదపద్మారాధన సేవ.– మే 9న శ్రవణా నక్షత్రం సందర్భంగా ఉదయం 10.30. గంటలకు కల్యాణోత్సవం.– మే 13న ఉదయం 8 గంటలకు అష్టోత్తరశత కలశాభిషేకం.– మే 3, 10, 17, 24, 31వ తేదీలలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి ఉదయం 8.15 గంటలకు అభిషేకం.

# బ్రహ్మంగారి మఠంలో భక్తులకు చల్లని ఊరట

**- మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ**

**బ్రహ్మంగారిమఠం** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాలు మఠంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, భక్తులకు ఉపశమనం కలిగించేలా మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ×పుట్టా సుధాకర్ యాదవ్× ఆదేశాల మేరకు ప్రత్యేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.టీడీపీ మండల అధ్యక్షులు ×చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో, కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ మరియు మంచినీళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 3,000× మజ్జిగ ప్యాకెట్లు 10,000 మంచినీళ్ల ప్యాకెట్లు ఈ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ యాదవ్, భీమటం ఎస్ఐ వరప్రసాద్ మజ్జిగ ప్యాకెట్లతోపాటు, మంచినీళ్ల ప్యాకెట్లను ఉత్సవాలకు వచ్చిన భక్తాదులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ వేడి ఎక్కువగా ఉన్నందువల్ల దాతలు ముందుకు వచ్చి ఇలా మజ్జిగ ప్యాకెట్లు మంచినీళ్లు అందజేయడం ఎంతో మంచి పనిని ఇంతకంటే మంచి చేయడం మరొకటి ఉండదని పారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులుఎంపీపీ వీరనారాయణరెడ్డి, యల్లటూరి సాంబశివారెడ్డి, యస్.ఆర్ శ్రీనివాసులరెడ్డి, ముడమాల పోలిరెడ్డి, పూజ శివాయాదవ్, సుధాకర్, నాగయ్య, రామసుబ్బారెడ్డి, శీలం నరసింహ గౌడ్ సూరి యాదవ్ మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.స్వామివారి ఆరాధన మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ చలివేంద్రం తరహా పంపిణీని చేపట్టామని. కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి తెలిపారు

# శ్రీ చైతన్య కాలేజీలో భారీ దొంగతనం..

**- పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్ అరెస్ట్:**

**- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్** జల్సాలకు అలవాటు పడి, కష్టం లేకుండా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్తుడిని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించిన రూ. 5 లక్షల నగదు మరియు సుమారు 10 గ్రాముల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.?కేసు వివరాలు:?కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..దుర్షెడ్ గ్రామానికి చెందిన బొద్దుల యుగేందర్ అనే వ్యక్తి గతంలోనూ పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉండి, పీడీ యాక్ట్ కింద జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుండి వచ్చిన తర్వాత కూడా తన ప్రవర్తన మారని యుగేందర్, ఈ నెల 26 న మంకమ్మతోటలోని శ్రీ చైతన్య కాలేజీ ఆఫీసు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు.?బీరువాలో దాచి ఉంచిన రూ. 5 లక్షల నగదును, ఒక బంగారు చైన్ను దొంగిలించి తన ఇంటి వెనుక ఉన్న కట్టెల కుప్పలో దాచిపెట్టాడు. నమ్మదగిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి నేతృత్వంలోని బృందం నిందితుడిని దుర్షెడ్ లోని అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకున్నారు.స్వాధీనం చేసుకున్న **ఆస్తి:**నిందితుడు చూపిన గుర్తింపు మేరకు పంచుల సమక్షంలో కింది సొత్తును స్వాధీనం చేసుకున్నారు:?రూ. 5,00,000 ఐదు లక్షల రూపాయలు?బంగారం: 10 గ్రాముల బంగారు చైన్.?పోలీసుల హెచ్చరిక,?నిందితుడు గతంలోనే చింతకుంట ఆంజనేయస్వామి గుడిలో హుండీ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో అంగీకరించాడు. నేర ప్రవృత్తి గల వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.?సకాలంలో నిందితుడిని పట్టుకుని సొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ డీజిల్ సంక్షోభం!

**- పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూలు! - దర్శనమిస్తున్న నో స్టాక్ బోర్డులు.**

రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రమైంది. ప్రధాన పట్టణాల్లో బంకుల వద్ద కిలోమీటర్ల మేర క్యూలైన్లు కనిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో రాత్రికి రాత్రే పెట్రోల్ డీజిల్ దొరకడం లేదని వార్త గుప్పుమనడంతో వాహనదారులు బంకుల వద్దకు పరుగులు పెట్టారు. ఫిల్లింగ్ స్టేషన్స్ వద్ద కిలోమీటర్ల మేర క్యూలైన్లు కనిపిస్తున్నాయి. భారీ వాహనదారులు రావడంతో చాలా బంకుల నిర్వాహకులు నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ఉమ్మడి గోదావరి జిల్లాలు, కర్నూలు, నంద్యాల, కృష్ణా వంటి జిల్లాల్లో చమురు కొరత దారుణంగా ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. కర్నూలు జిల్లాలో పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు గంటల తరబడి క్యూలైన్లలో ఎదురు చూస్తున్నారు. డీజిల్ దొరకదనే భయంతో పెట్రోల్ కోసం కూడా జనం ఎగబడుతున్నారు. చేతిలో ఖాళీ బాటిళ్లు, టిన్‌లు పట్టుకొని ఇంధనం కోసం బారులు తీరుతున్నారు. ఇది కర్నూలు జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రధాన పట్టణాలైన విజయవాడ, మచిలీపట్నంలో దాదాపు అన్ని బంకుల్లో డీజిల్ నిల్వలు లేవనే పరిస్థితి కనిపిస్తోంది. విజయవాడలో దాదాపు 75% బ్యాంకుల్లో నో స్థాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని బంకుల్లో మాత్రమే కొద్దిపాటి నిల్వలు ఉండటంతో వాహనదారులకు రేషన్ పద్ధతిలలో ఇంధనాన్ని సరఫరా చేస్తున్నారు. ఒక్కో వాహనాన్నికి 500 రూపాయలకు మించి డీజిల్ కొట్టడం లేదు. నందిగామలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడ కూడా కారుకు పది లీటర్లు, లారీకి 50 లీటర్లు మాత్రమే ఇంధనాన్ని ఫిల్ చేస్తున్నారు. ఆటో డ్రైవర్లు రెండు లీటర్ల డీజిల్ కోసమే గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. దీనిపై స్పందించిన ప్రభుత్వం రాష్ట్రంలో చమురు కొరత లేదని, ప్రజలు కంగారు పడొద్దని సూచించింది. దీని వల్ల ఉన్న స్టాక్ త్వరగా అయిపోతుందని అవసరమైన వాళ్లకు అందకుండా పోతుందని తెలిపారు. అవసరానికి మించి చమురు స్టాక్ పెట్టుకోవద్దని హితవు పలికింది.

# ఇంధన పరిమితులపై స్పష్టత లేక రాజవొమ్మంగిలో ఇబ్బందులు

**- 30 శాతం నిబంధన అమలు విధానం తెలియక వాహనదారుల ఆందోళన**





**రాజవొమ్మంగి, ఏప్రిల్ 27:** మండల కేంద్రంలో ఇంధన సరఫరాపై స్పష్టత లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్రోల్ కొరతతో ఇప్పటికే సమస్యలు తలెత్తగా, డీజిల్ సరఫరాలో అమలు చేస్తున్న 30 శాతం నిబంధనపై వివరాలు తెలియక గందరగోళం నెలకొంది.జిల్లా యంత్రాంగం ప్రతి వాహనానికి 30 శాతం మేర మాత్రమే డీజిల్ ఇవ్వాలని సూచించినప్పటికీ, అది ట్యాంకు సామర్థ్యానికి అనుగుణంగా ఎలా లెక్కించాలి, చిన్న వాహనాలకు ఎంత, పెద్ద వాహనాలకు ఎంత అనే విషయంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వలేదు. దీంతో బంకుల వద్ద ఒక్కోచోట ఒక్కో విధంగా డీజిల్ సరఫరా జరుగుతోంది.కొన్ని బంకుల్లో చిన్న వాహనాలకు నిర్దిష్టంగా వెయ్యి రూపాయల వరకు, పెద్ద వాహనాలకు రెండు వేల నుంచి రెండువేల ఐదు వందల రూపాయల వరకు మాత్రమే డీజిల్ అందిస్తున్నారు. అయితే ఇది 30 శాతం నిబంధనకు ఎలా సరిపోతుందనే విషయంపై స్పష్టత లేకపోవడంతో వాహనదారుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రత్యేకంగా భారీ వాహనాల యజమానులు ఈ పరిమితి సరిపోదని అంటున్నారు. ప్రయాణమధ్యలోనే వాహనాలు ఆగిపోతే సరుకు రవాణా దెబ్బతింటుందని వారు చెబు తున్నారు. ఈ సమయంలో మండలంలో జీడి, మామిడి పంటల రవాణా ప్రారంభమవుతున్నందున ఇంధన సమస్య మరింత ప్రభావం చూపుతోంది.ఇదిలా ఉండగా, వ్యవసాయ పనుల్లో వినియోగించే ట్రాక్టర్ల యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాల నుంచి రాజవొమ్మంగి మండల కేంద్రంలోని బంకుకు రావాలంటే చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు పది కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని వారు చెబుతున్నారు. ఒక లీటర్ డీజిల్‌తో సుమారు ఏడు కిలోమీటర్లు మాత్రమే ప్రయాణం సాధ్యమవుతుండగా, బంకుల వద్ద పది లీటర్ల పరిమితి విధించడం వల్ల తిరిగి పొలాలకు చేరుకోవడమే కష్టంగా మారుతోందని ఒక రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఉంటే వ్యవసాయ పనులు ఎలా నిర్వహించాలనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.ఇదిలా ఉండగా, మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్‌లో నిన్నటి నుంచి పెట్రోల్ అందుబాటులో లేకపోవడంతో టూ వీలర్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్రోల్ కోసం సుమారు 15 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో సమయం, ఖర్చు రెండూ పెరుగుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు.ఇప్పటికైనా 30 శాతం నిబంధన అమలు విధానం పై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు, వ్యవసాయ రంగ అవసరాలను దృష్టిలో పెట్టుకుని డీజిల్ సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే పెట్రోల్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని వాహనదారులు, రైతులు కోరుతున్నారు.

# న్యాయవాదిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

**- నిందితులను శిక్షించాలని డిమాండ్**

**- విధులు బహిష్కరించిన న్యాయవాదులు**



**కోరుట్ల** సీనియర్ న్యాయవాది గంగుల సత్యార్థప్రకాశ్ పై దాడి హేమమైన చర్య అని న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటి అని ఇట్టి విషయం ప్రజలు ఒక చర్చలు మారిందని తెలుపుతూ సోమవారం కోరుట్లలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసో సియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ ఒక సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం హేమమైన చర్యని న్యాయవ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యంగా పరిస్థితి ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి దాడి వెనుక ఎంతటి వారున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 24 శుక్రవారం రాత్రి ఆఫీస్ పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దాడి జరిగి మూడు రోజులు జరుగుతున్న పోలీసులు నిందితులను పట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని, నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బార్ అసోసియేషన్ పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ఒక సీనియర్ న్యాయవాదిపై ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని ఇప్పటికైనా పోలీసులు నిందితులను త్వరగా అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి నిందితులను పట్టుకునే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్57తామన్నారు.అనంతరం బార్ అసోసియేషన్ పక్షాన కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ కు వినతి పత్రాన్ని అందజేస్తూ నిందితులను పట్టుకొని శిక్షించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనే యులు ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో వైసీపీ కార్యకర్త దారుణహత్య

**తాడిపత్రి** తాడిపత్రిలో వైకాపా కార్యకర్త అబ్దుల్ అలియాస్ బండాను దుండగులు నరికి చంపారు. తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డపాళ్యంలో ఘటన జరిగింది. ఇంటికి వెళ్తుండగా మాటువేసి గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసారు.

# నందిగామలో నో డీజిల్.. నో స్టాక్

**నందగామ**నందిగామ లో డీజిల్ దొరక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రికమండేషన్ ఉంటే బంక్ సిబ్బంది డిజిల్ ఇస్తున్నారని ఆరోపించారు. రికమండేషన్ ఉన్న ఫుల్ ట్యాంక్ అవ్వదని అంటున్నారని అన్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న ఆరోపించారు. డీజిల్ ధరలు పెరుగుతాయన్న ఊహాగానాలతో లోడ్ ఉన్నా సరే డీజిల్ కొట్టడం లేదంటున్నారు వాహన దారులు..తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు బంక్ ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**జయశంకర్ భూపాలపల్లి** ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అనంతరం శాఖల వారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 73 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 2 నుండి 8 వరకు వైభవంగా పదకవితా పితామహుడు అన్నమయ్య 618వ జయంతి ఉత్సవాలు

తాళ్లపాక, రాజంపేట, తిరుపతిలో ఆధ్యాత్మిక కళోత్సవాల సందడిసంకీర్తనలతో శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 618వ జయంతి ఉత్సవాలు మే 2 నుండి 8వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, రాజంపేటలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరంలలో జయంతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.తాళ్లపాకలో..తాళ్లపాకలోని ధ్యానమందిరంలో మే 2వ తేదీన ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మొదటగా అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు మరియు స్థానిక కళాకారులచే సప్తగిరి సంకీర్తన గోష్ఠిగానం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీవారి కల్యాణం కన్నుల పండుగగా జరుగనుంది. ఇందులో భాగంగా మే 2 నుండి 8వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు గాత్ర సంగీతం, హరికథ, నృత్య, నాటక ప్రదర్శన కార్యక్రమాలు జరుగనున్నాయి. రాజంపేటలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద మే 2వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్ సేవ జరుగనుంది. అదేవిధంగా మే 2 నుండి 8వ తేదీ వరకు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు సంగీత, వాద్య, హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.తిరుపతిలో..తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో మే 2వ తేదీ ఉదయం 9 గంటలకు సప్తగిరి సంకీర్తన గోష్ఠిగానంతో జయంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు సంగీత సభ, ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హరికథ గానం జరుగనుంది. మే 3 నుండి 7వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాహిత్య సదస్సులు జరుగనున్నాయి. మే 8వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ కోదండరామస్వామివారి ఆస్థానం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సంగీత సభ, హరికథ గానం జరుగనుంది. ఇందులో భాగంగా మే 2 నుండి 8వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు గాత్ర సంగీతం, నృత్య, వాద్య, హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి. మహతి కళాక్షేత్రంలోనూ మే 2 నుండి 8వ తేదీ వరకు సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు సంగీత, నృత్య, వాద్య కార్యక్రమాలు జరుగనున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నమయ్య సంకీర్తనల సౌరభాన్ని ఆస్వాదించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

# వైద్య కళాశాల భవననిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి** వైద్య కళాశాల మరియు వైద్య విద్యార్థుల వసతి భవనం (హాస్టల్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేవని, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నప్పటికీ పనులు ఆలస్యమవ్వడం సరికాదన్నారు. పనుల్లో వేగం పెంచేందుకు లేబర్ మొబిలైజేషన్‌ను పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరపు వైద్య అడ్మిషన్లు పూర్తి అయి విద్యార్థులు కళాశాలకు రానున్న నేపథ్యంలో, అప్పటికి అన్ని నిర్మాణ పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా బెడ్స్, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, టిజి ఎం ఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
మంగళవారం, ఏప్రిల్ 28, 2026



# రాజ్ చాలా గ్రేట్

**– భర్తపై సమంత ప్రశంసలు**

దర్శకుడు, నిర్మాత రాజ్ నిడిమోరును ప్రముఖ సినీ నటి సమంత వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇద్దరికీ ఇది రెండో వివాహం కావడం గమనార్హం. మరోవైపు, వీరి జీవిత ప్రయాణం సంతోషంగా, అన్యోన్యంగా ముందుకు సాగుతోంది. వ్యక్తిగతంగానే కాకుండా వృత్తిపరంగానూ సమంత-రాజ్ నిడిమోరుల బంధం మరింత బలపడుతోంది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి విజయవంతమైన ప్రాజెక్టుల తర్వాత, ఇప్పుడు ఈ జంట 'మా ఇంటి బంగారం' సినిమా కోసం జట్టు కట్టారు. సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' ద్వారా రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నందినీ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా వెన్నెల కిషోర్ అడిగిన 'మీ ఫ్యామిలీ మ్యాన్' ఎలా ఉంటారు? అనే ప్రశ్నకు సమాధానంగా.. "రాజ్ చాలా గ్రేట్, ఆయనో అద్భుతమైన క్రియేటర్" అంటూ సమంత తన భర్తపై ప్రశంసలు కురిపించడం వారి మధ్య ఉన్న గౌరవాన్ని చాటిచెబుతోంది.

2025 డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో అత్యంత నిరాడంబరంగా జరిగిన వీరి వివాహం అప్పట్లో పెద్ద సంచలనం. ఇప్పుడు పెళ్ళైన తర్వాత వస్తున్న వీరి కాంబినేషన్లో వస్తున్న తొలి చిత్రం కావడంతో ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒక సాధారణ గృహిణి పవర్‌ఫుల్ మహిళగా ఎలా మారిందనే కాన్సెప్ట్‌తో 'ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్'గా వస్తున్న ఈ సినిమా మే 15న విడుదల కానుంది.

# ఓటీటీలో దూసుకుపోతున్న 'వశీకరణం'



క్షుద్ర శక్తులకు సంబంధించిన కంటెంట్ పట్ల కుతూహలాన్ని కనబరిచే ప్రేక్షకుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. దెయ్యాలకి సంబంధించిన హారర్ థ్రిల్లర్ సినిమాల తరువాత, ఈ తరహా కంటెంట్ పట్ల ఆసక్తిని చూపించేవారి శాతం ఎక్కువే. భయపడుతూ చూడటంలోనే థ్రిల్ ఫీలవుతూ ఉంటారు. అందువల్లనే ఈ తరహా కథలు ఓటీటీ సెంటర్లలోకి వరుసగా దిగిపోతున్నాయి. అలా 'సోనీ లివ్' ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చిన హిందీ సిరీస్ గా 'వశీకరణం : కిస్ పర్ రఖే విశ్వాస్' కనిపిస్తుంది. మార్చి 16వ తేదీ నుంచి ఈ సిరీస్ నుంచి ఎపిసోడ్స్ వదులుతూ వస్తున్నారు. ప్రతి సోమ వారం నుంచి శుక్రవారం వరకూ అందుబాటులోకి వస్తున్న కొత్త ఎపిసోడ్స్ తో ఈ సిరీస్ దూసుకుపోతోంది. ఇంతవరకూ ఈ సిరీస్ నుంచి 30 ఎపిసోడ్స్ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. స్నేహలత వసైకర్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సిరీస్, ప్రస్తుతం హిందీ భాషలో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలో తెలుగులోను అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనివిన్పిస్తున్నాయి. మహారాష్ట్ర ప్రాంతంలోని ఒక మారుమూల గ్రామంలో సుమన్ అనే శ్రీమంతురాలు ఉంటుంది. ఆ ఇంట్లో పెత్తనమంతా ఆమెదే. ఆమె కనుసైగలలోనే అన్ని పనులు జరిగిపోతూ ఉంటాయి. ఆమెకి ఎదురు మాట్లాడటానికి పనివాళ్లెవరూ సాహసించరు. ఆమెకి వశీకరణ విద్యలో ప్రవేశం ఉంటుంది. అందువలన పౌర్ణమి రోజులలో రహస్యంగా ఆమె ఆ తాంత్రిక విద్యను ప్రయోగిస్తూ ఉంటుంది.

ఒక వ్యవసాయ కూలీ తల్లి ఈ విషయాన్ని బయటికి చెప్పడంతో అసలు కథ మొదలవుతుంది. భారీతనం .. నేపథ్య సంగీతం .. ఫొటోగ్రఫీ ఈ సిరీస్ ప్రధానమైన బలంగా నిలిచాయి.

# లగ్గం టైమ్' మూవీ రివ్యూ!



తెలుగు తెరపై ఇప్పుడు చిన్న సినిమాల జోరు కొనసాగుతోంది. దాంతో చిన్న సినిమాల ద్వారా చాలామంది హీరోలు .. హీరోయిన్లు పరిచయమవుతున్నారు. ఓ మాదిరి బడ్జెట్ లో తెరకెక్కించే సినిమాల కోసం ఎక్కువగా రొమాంటిక్ లవ్ స్టోరీస్ ను ఎంచుకుంటున్నారు. అలా రూపొందిన సినిమానే 'లగ్గం టైమ్'. రాజేశ్ మేరు – నవ్య చిట్యాల జంటగా నటించిన ఈ సినిమా, ఫిబ్రవరి 6వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ నెల 25వ తేదీ నుంచి 'ఆహా'లో అందుబాటులోకి వచ్చింది. సూర్య (రాజేశ్) 'కరీంనగర్' కి చెందిన యువకుడు. తన స్నేహితుడైన 'మాధవ్' పూణెలో జాబ్ చేస్తూ ఉండటంతో, తాను కూడా అక్కడ ఏదైనా జాబ్ చూసుకోవచ్చుననే ఆశతో వెళతాడు. మాధవ్ రూమ్ లో ఉంటూ ఉద్యోగాన్ని వెతుక్కునే పనిలో పడతాడు. అప్పటికే అనన్య (నవ్య) పూణెలో జాబ్ చేస్తూ ఉంటుంది. అదే ఆఫీస్ లో పనిచేసే 'బేబీ'తో కలిసి ఆమె ఒక ఫ్లాట్ లో ఉంటూ ఉంటుంది. అనన్య ఆఫీసులోనే పనిచేస్తున్న మాధవ్, బేబీతో ప్రేమలో ఉంటాడు. అలా మాధవ్ – బేబీ ద్వారా సూర్యకి అనన్య పరిచయమవుతుంది. సూర్య తొలి చూపుతోనే అనన్యను ఆరాధించడం మొదలు పెడతాడు. ఆమెకి మరింత దగ్గర కావాలంటే, ఆమె ఆఫీసులో జాబ్ సంపాదించాలని నిర్ణయించుకుంటాడు. సూర్యను ఇష్టపడుతున్న అనన్య, అతను తన ఆఫీసులో జాయిన్ కావడానికి అవసరమైన సాయం చేస్తుంది. అలా వాళ్లిద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారుతుంది. అనన్యను పెళ్లి చేసుకోవాలని సూర్య నిర్ణయించుకుంటాడు. అదే సమయంలో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసే అనన్య తండ్రి బలరామ్ (భోగిరెడ్డి శ్రీనివాస్) ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటూ ఉంటాడు. ఆ సమస్య నుంచి బయటపడటం కోసం, అదే ఊరుకి చెందిన సుబ్బరాజు (కేదార్ శంకర్) కొడుకు చందూ (నెల్లూరు సుదర్శన్)కి అనన్యను ఇచ్చి పెళ్లి చేయాలని నిర్ణయించుకుంటాడు. అందుకు సంబంధించిన 'లగ్గం' కూడా ఖరారై పోతుంది. సరిగ్గా 'లగ్గం టైమ్'కి సూర్య ఏం చేస్తాడు? అతను తీసుకున్న నిర్ణయం ఎలాంటి పరిణామాలకు దారితీస్తుంది? అనేది కథ. ఒక పరిచయం స్నేహంగా మారడానికీ .. ఆ స్నేహం ప్రేమగా మారడానికి ఎంతో కాలం పట్టదు. అయితే ప్రేమ ముదిరిన తరువాతనే అసలు కథ మొదలవుతుంది. ఆ ప్రేమ పెళ్లిపీటల వరకూ వెళ్లే క్రమంలో ఎన్నో అవాంతరాలను .. అడ్డంకులను ఎదుర్కోవలసి ఉంటుంది. ఆడపిల్లలు తమ కుటుంబ పరిస్థితులకు .. పేరెంట్స్ మాటకు కట్టుబడి ఉండవలసి వస్తుంది. అలాంటి పరిస్థితులలో అబ్బాయిలు తీసుకునే నిర్ణయంపైనే ఆ ప్రేమకథ ఆధారపడి ఉంటుంది. అలాంటి ఒక ప్రేమకథనే ఇది. ప్రేమించుకోవడానికి ఇద్దరి అభిప్రాయాలు .. అభిరుచులు కలిస్తే సరిపోతుంది. ప్రేమించుకోవడానికి ఎవరి అనుమతులతో పనిలేదు. కానీ పెళ్లి దగ్గరికి వచ్చేసరికి, ఇద్దరూ తమ కుటుంబాలను ఒప్పించవలసి ఉంటుంది. అందుకు అవకాశం లేకపోతే ఏమౌతుంది? ఆ ప్రేమజంట ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది? అనే ప్రధానమైన అంశం చుట్టూనే ఈ కథను తిప్పుతూ వెళ్లారు. సాధారణంగా ప్రేమకథల్లో విలన్స్ గా అమ్మాయి పేరెంట్స్ గానీ .. అబ్బాయి పేరెంట్స్ గాని కనిపిస్తూ ఉంటారు. వాళ్లు పెట్టే పరీక్షలను ఆ ప్రేమజంట దాటుకుంటూ వెళ్లడమే ఆడియన్స్ లో ఆసక్తిని రేకెత్తిస్తూ ఉంటుంది. అయితే ఈ కథలో .. ఈ విషయంలో దర్శకుడు కాస్త కొత్తగా ఆలోచన చేశాడనే చెప్పాలి. ప్రేమ పక్షులు ఎగరకుండా అడ్డుపడుతున్నది ఎవరనే ఒక కుతూహలాన్ని పెంచడానికి ప్రయత్నం చేశారు. పరిచయం .. స్నేహం .. ప్రేమ .. పెళ్లి పీటల దిశగా అడుగులు .. దాదాపు ప్రేమకథలన్నీ ఇదే ఫార్మేట్ లో ముందుకు వెళుతూ ఉంటాయి. ప్రేమకథలో గాఢంగా కనిపించవలసింది ఫీల్. రొమాన్స్ .. ఎమోషన్స్ ఏదైనా అందులో మనసుకు హత్తుకునే ఫీల్ ఉండాలి. పాటల్లోను ఆ ఫీల్ తప్పకుండా పండాలి. లవ్ స్టోరీస్ కి సున్నితమైన కామెడీ కూడా అవసరమే. అయితే ఇవేవీ ఈ కథలో ఆశించిన స్థాయిలో కనిపించవు. ఇక ఈ కథలో ప్రేమికుల పాలిట విలన్ ఎవరనే విషయంలో దర్శకుడు చూపించడానికి ట్రై చేసిన కొత్తదనం కూడా పేలవంగానే అనిపిస్తుంది. హీరో – హీరోయిన్ నటన ఓ మాదిరిగా అనిపిస్తుంది. ఆడియన్స్ ను కథలోకి తీసుకుని వెళ్లడానికి ఈ స్థాయి నటన సరిపోదు. మిగతా సీనియర్ ఆర్టిస్టులు బాగానే చేశారు. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి. ప్రేమకథలను ఆడియన్స్ చూసి చూసి ఉంటారు. అందువలన కొత్త పాయింట్ తో వచ్చిన ప్రేమకథలను చూడటానికే ప్రేక్షకులు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఒకవేళ పాత కథనే అయినా కొత్తగా చెప్పడానికి ట్రై చేస్తే కనెక్ట్ అవుతారు. అలా కాకుండా రొటీన్ కథనే చూపించడానికి ప్రయత్నం చేస్తే అసహనానికి లోనవుతారు. అలాంటి ఒక రొటీన్ ట్రాక్ లోనే నిదానంగా .. నింపాదిగా నడిచే కథ ఇది.

# కాకినాడలో 'మకుటం' షెడ్యూల్ పూర్తి..

**– చిత్ర బృందానికి విశాల్ ధన్యవాదాలు**



కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ తన తాజా చిత్రం 'మకుటం' కోసం జరిపిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేశారు. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో జరిగిన ఈ చిత్రీకరణ ముగిసినట్లు ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్ర బృందం చెన్నైకి తిరిగి వెళ్లింది. సినిమాలోనే అత్యంత కష్టమైన 90ల నాటి నేపథ్యంలోని సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించినట్లు విశాల్ తెలిపారు. ఈ రెండు వారాలు తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడినప్పటికీ, పట్టుదలతో షూటింగ్ పూర్తి చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన చిత్ర బృందానికి విశాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "ఎలాంటి ఇగో లేకుండా వృత్తిపట్ల అంకితభావం చూపిన నా డార్లింగ్ అంజలికి, డీఓపీ అభినందన్‌కు, బృందా మాస్టర్‌కు, నా దర్శకత్వ బృందానికి, తీవ్రమైన ఎండలను తట్టుకుని పనిచేసిన నటీనటులందరికీ ధన్యవాదాలు" అని విశాల్ తన పోస్ట్‌లో రాశారు. తనకు అండగా నిలిచిన కాబోయే అర్ధాంగి సాయిధన్సికకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నుంచి చెన్నైలో చివరి షెడ్యూల్ ప్రారంభం కానుందని విశాల్ వెల్లడించారు. త్వరలోనే జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతంలో సినిమా నుంచి తొలి సింగిల్ విడుదల కానుందని, ఆయన మ్యాజిక్ కోసం సిద్ధంగా ఉండాలని అభిమానులకు సూచించారు. కాగా, మకుటం చిత్రానికి విశాల్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండడం విశేషం ఈ చిత్రం తమిళంలో 'మగుడం' పేరుతో రూపుదిద్దుకుంటోంది.

## టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన దువ్వాడ మాధురి..

# పవర్‌ఫుల్ పాత్రతో సినీ ఆరంగేట్రం




వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తో ఉన్న అనుబంధం వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో పాప్యులర్ అయిన మాధురి... ఇప్పుడు నటిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 'చీన్ టపాక్ డుం డుం' అనే విభిన్నమైన టైటిల్‌తో వస్తున్న చిత్రం ద్వారా ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాలో మాధురి 'గైరమ్మత్త' అనే గంభీరమైన పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా విడుదలైన ఆమె పోస్టర్ చూస్తుంటే, సినిమాలో ఆమె పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతోందని అర్థమవుతోంది. 'శుభం' సినిమా ఫేమ్ గవిరెడ్డి శ్రీనివాస్ హీరోగా నటిస్తుండగా, ఆయన సరసన బ్రిగిడా సాగా హీరోయిన్‌గా నటిస్తోంది. వైఎన్ లోహిత్ దర్శకత్వంలో 'విలేజ్ టాకీస్' బ్యానర్‌పై శ్రీను నాగులపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి టాలీవుడ్ స్టార్స్ తరలివచ్చారు. స్టార్ హీరోయిన్ సమంత క్లాప్ కొట్టగా, గోపిచంద్ మలినేని, నందిని రెడ్డి, వశిష్ఠ వంటి ప్రముఖులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఆగస్టు నెలలో విడుదల చేసేందుకు యూనిట్ ప్లాన్ చేస్తోంది.

# పోలీస్‌ఆఫీసర్ తిరుపతి తడాఖా



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రలుగా రూపొందుతున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకుడు. వడ్డేపల్లి శ్రీవాణీనాథ్ర, యశ్వంత్ రాజ్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో సముద్రఖని 'తిరుపతి' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోలీస్ ఆఫీసర్ తిరుపతిగా అద్భుతమైన స్క్రీన్ ప్రెజన్స్‌తో సముద్రఖనిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రమేశ్ కుశేందర్‌రెడ్డి, సంగీతం: గ్యాని, నిర్మాణం: మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రై.లిమిటెడ్.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com